57406
57407
Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఏప్రిల్ 18, 2010

అక్షర నక్షత్రాలు

హ్యాపీ బర్త్‌డే

(2010 ఏప్రిల్ 18 నుంచి 2010 ఏప్రిల్ 24 వరకు)

ఎన్. సాతియ
6సం॥,ఏప్రిల్-2004
పద్మ-లక్ష్మయ్య
అయ్యవారిగూడెం-రంగారెడ్డి

ఎ. అరుణతేజ్
2సం॥,ఏప్రిల్-18
ప్రసన్నకుమారి-వెంకటేశ్వర్లు
రౌతులపూడి-తూ॥గో॥

కె. మైత్రి
5సం॥,ఏప్రిల్-22
మంజుల-సిద్దిరాములు
గోపాల్‌పేట్-నిజామాబాద్

విజయ్‌వరుణ్
4సం॥,ఏప్రిల్-18
సిరిలావణ్య-గోపీకృష్ణ
శ్రీకాకుళం

బన్ని
2సం॥,ఏప్రిల్-2008
పద్మ-లక్ష్మయ్య
యాచారం-రంగారెడ్డి

ఎం. శ్రావణ్‌కుమార్
1సం॥,ఏప్రిల్-18
శైలజ-శ్రీనివాసరావు
కాకినాడ

ఎన్. మౌనిక
ఏప్రిల్-18
నీలవేణి-లక్ష్మీనారాయణ
గాజువాక-విశాఖ

బి. సామ్రాట్
ఏప్రిల్
లలిత-వెంకటేష్
లెనిన్‌నగర్-ఖమ్మం

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

పెళ్లిసందడి

‘స్వతంత్ర భారతంలో చావు కూడా పెళ్లిలాంటిదే’ అన్నాడు ఆకలిరాజ్యం కథానాయకుడు. ‘సెలబ్రిటీల వ్యవహారంలో పెళ్లి కూడా సినిమాలాంటిదే బ్రదర్’ అని పాడుకోవాలిప్పుడు! కాకపోతే ఏమిటి మరి! ఇటీవలి పెళ్లిళ్లలో ఏది మాత్రం సినిమాకు తీసిపోయింది? ఎన్ని మలుపులు? ఎన్ని మెరుపులు? ఎంత ఉత్కంఠ? ఎంత ఊరింత? కల్యాణ గంట మోగి, కత సుఖాంతమయ్యేసరికి ఎన్ని సీన్లు? ఎన్ని రీళ్లు? సానియా- షోయబ్‌ల పెళ్లి ఘట్టాన్ని జాగ్రత్తగా ఎడిట్ చేసి, డబ్బింగ్ చెప్పిస్తే కచ్చితంగా ఓ సినిమా అయిపోతుంది!

ఎలక్ట్రానిక్ మీడియా పుణ్యమాని జనానికి సెలబ్రిటీల పెళ్లి తంతు పెద్ద వినోదమైపోయింది! ఊళ్లో పెళ్లి - కుక్కల హడావిడి అని ఓ పుల్లవిరుపు మాట పల్లెల్లో వాడుకలో ఉంది. సంబంధం లేనివాళ్లు అనవసర హైరానా పడుతుంటే ఈ మాటను అంటిస్తారు. ఇప్పుడు పదిమందిలో పేరొందిన వ్యక్తి ఎవరు పెళ్లి చేసుకున్నా- మీడియా అలాంటి ఆపసోపాలే పడిపోతోంది.

సాధారణంగా పెళ్లికి బంధుమిత్ర సకుటుంబ సపరివార సమేతంగా హాజరు కమ్మని, తామిచ్చే చందన తాంబూలాది విందుభోజన సత్కారాలను స్వీకరించాలని వినమ్రంగా, మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తారు. అలాంటి ఆహ్వానాలూ, మర్యాదలూ లేకపోయినా హాజరయ్యేది ఒక్క ఎలక్ట్రానిక్ మీడియాయే! రావొద్దు మొర్రో అని సదరు పెళ్లిపెద్దలు చేతులెత్తి మొత్తుకున్నా దొడ్డిదారినైనా దూరి తీరతారు. ఏమైననూ... పిలవని పెళ్లికెళ్లి లొల్లి చేయడం ఒక్క మైకు మీడియాకే చెల్లుతోంది! ఇదొక వైచిత్రి!

కొన్ని పెళ్లిళ్లకు బాజాభజంత్రీలు కన్నా ముందు వివాద నగారాలు మోగుతాయి. కల్యాణ గంటలకు బదులు కయ్యాల మంటలు చిటపటమంటాయి. అందుకనే పెళ్లంటే నూరేళ్ల పంట అని పూర్వం పెద్దలంటే- కాదు వివాదాల మంట అంటున్నారు ఇప్పటివాళ్లు. చట్టాన్ని, సాంప్రదాయాన్ని గౌరవించాల్సిన ఓ కేంద్రమంత్రి మూడోపెళ్లికి సిద్ధమై ఇలాంటి చిక్కుల్లోనే పడ్డాడు. చుక్కల్లో చంద్రుడిలా వెలిగిపోదామనుకుంటే- ఐపిఎల్ మ్యాచుల్లో బంతిలా అల్లాడిపోవల్సి వచ్చింది! ఈ మ్యాచ్ చివరాఖరికి ఏమవుతుందో ఎంపైర్ మేడమ్‌కే తెలియాలి. అంతవరకూ మీడియాకు సందడే సందడి...

★

ఈ సంచికలో....

టపా ... 2
రుచి ... 3
కవిత్వమ్ ... 6
సీరియల్ ... 8
తెలుసుకుందామా ... 10
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
క్రైమ్‌కథ ... 20
చేటు తెచ్చిన పాము పెంపకం.. 21
విజ్ఞానవీచిక 22
వేసవి కార్టూన్లు ... 23
కొత్త పుస్తకాలు ... 24

ఇంకా...

స్ఫూర్తి ... 4

అందరికీ మార్గదర్శకం

చూద్దామా ... 7

అపురూప నగరం ఇస్తాంబుల్

కథ ... 18

పడిలేచిన కెరటం



కళ్లకు కట్టిన కవర్

ఈవారం ప్రజాశక్తి అనుబంధం స్నేహలోని 'మనలోమాట'లో మినీ పూదండల గురించి చక్కగా వివరించారు. ఇది కేవలం యు.పికి, మాయావతికి సంబంధించిన వ్యవహారం మాత్రమే కాదు. దేశం మొత్తం విస్తరిస్తున్న విష సంస్కృతి ఇది. అదే విధంగా అంజన గారి కవర్‌స్టోరీ 'బతుకు ప్రియం... పొదుపు నయం' ఎంతో బాగుంది. వాస్తవాలను కళ్లకు కట్టినట్లుగా వివరించారు. ఏవిధంగా పొదుపు చర్యలు పాటించాలో చాలా చక్కగా తెలియజేశారు. ఇక స్విట్జర్లాండ్ గురించిన వివరాలు ఎంతో బాగున్నాయి. ద్రాక్ష పండులోని విశేషాల గురించి, సుగుణాల గురించి డాక్టర్ విజయ్‌గారి వ్యాసం చాలా బాగుంది.

మార్టూరు అజయ్‌కుమార్,
చిలకలూరిపేట, గుంటూరు.

పొదుపు సూత్రాలు పనికొచ్చాయ్

ఏప్రిల్ 4 అనుబంధంలోని ముఖచిత్ర కథనం 'బతుకు ప్రియం... పొదుపు నయం' ఉపయుక్త సమాచారంతో సామాన్య కుటుంబీకులకు సాకారంగా వుంది. విషయాలు సాధారణమే అయినా అందరూ తెలుసుకుని ఆచరించాల్సిన ఆవశ్యకత, తద్వారా ఒనగూడే సౌఖ్యం గురించి సూత్రబద్ధంగా వివరించిన వైనం అభినందనీయం. అలాగే... ఇంట్లో జరిగే అపాత్ర దానాలను యుక్తితో అడ్డుకుని తన కుటుంబాన్ని సంతోషమయం చేసుకున్న 'బుద్ధిమతి' బాలల కథ కూడా ముఖచిత్ర కథనానికి అన్వయంగా సాగింది. బాల్యంలోనే ఏ అలవాటైనా అలవడేది. అక్కడ తీసుకునే జాగ్రత్తలను బట్టే భావిజీవితం ఆధారపడి వుంటుంది. ఏ మార్పు అయినా ఆ దశనుండే తీసుకురావాలి. విలువైన విషయ సమాహారం అందించిన ఆదివారం స్నేహకు అక్షరాభివందనాలు.

అమ్మిన శ్రీనివాసరాజు,
చర్ల, ఖమ్మం.

అలరించింది

ప్రజాశక్తి ఆదివారం ఏప్రిల్ 4వ తేదీ స్నేహ సంచికలో "మంచు కొండల మధ్య..." వ్యాసం అలరించింది. ఐక్యరాజ్య సమితి కార్యాలయాలు, రైలు మార్గాలు, బెర్న్ విషయాలతో పాటు గడియారాలకు పుట్టిల్లు స్విట్జర్లాండ్. ఇలా అనేక విషయాలు తెలిపినందుకు ధన్యవాదాలు.

ఆచార్య నూతి నారాయణరావు,
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

సువర్ణావకాశం

ఏప్రిల్ 4 నాటి ప్రజాశక్తి అనుబంధం స్నేహలో 'అట్టమీది కథ' ద్వారా పొదుపు ఎంత ముఖ్యమో తెలిసింది. 'చల్లచల్లగా...' అంశంలో ద్రాక్ష సంగతులతో మా చవులూరింపజేశారు. 'చూద్దామా' ద్వారా ప్రతివారం అనేక దర్శనీయ ప్రదేశాల గురించి తెలుసుకునే సువర్ణావకాశం కలుగుతోంది. 'ప్రాణజల' చిత్రాలు ముచ్చటగా వున్నాయి. రామచంద్రరావుగారి కథ 'బుద్ధిమతి' బావుంది. 'కళ' ద్వారా అందించిన రచన హృదయాన్ని కదిలించింది. 'స్ఫూర్తి' శీర్షిక ద్వారా ఎన్నో గొప్ప గొప్ప పుస్తకాల సమాచారాన్ని, వాటి ఉన్నత విలువలను ఆకళింపు చేసుకోగలుగుతున్నాం. 'కవిత్వమ్'లోని కవితలన్నీ సామాజిక స్పృహతో కూడి వుండడం అభినందనీయం. 'బాలనేస్తాలు'లోని అంశాలన్నీ మెదడుకు మేత కలిగిస్తున్నాయి. సత్య స్కెచ్‌లన్నీ ప్రతివారం ఆలోచింపజేసేవిగా వుంటున్నాయి. 'మనలోమాట'గా మనీపూదండలు వేసుకుని, వేయించుకుని మురిసిపోవడం రాజకీయ నాయకులకు అనైతికత అనిపించుకుంటుందన్నది సత్యం.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

ఆసక్తి కలిగించిన వీచిక

ఏప్రిల్ 4 ఆదివారం అనుబంధంలో కవర్ స్టోరీ వివరణాత్మకంగా, ఎంతో ఉపయోగకరంగా వుంది. 'బతుకు ప్రియం... పొదుపు నయం' అనే కాప్షన్‌తో సాగిన అట్టమీది బొమ్మ కూడా ఎంతో ఆకట్టుకునేలా వుంది. నేటి జీవన సమరంలో బడ్జెట్ అనేది ఎంతో ముఖ్యంగా మారింది. ప్రతీ మనిషి తాను సంపాదించే దానిలో కొద్దిపాటి మొత్తాన్ని పొదుపు చేయగలిగితే తప్ప తర్వాత కాలంలో బతుకుబండిని నడపలేడు. తన జీవన నందనవనంలో కుటుంబమనే చెట్టును పొదుపు అనే నీటితో నిలబెట్టగలిగిన నాడు ఆ చెట్టు తర్వాతి కాలంలో ఎంతో కొంత కాపునిస్తుంది. అదే మొత్తం ఆదాయాన్నంతా ఏనెలకానెల వృథా చేస్తే ఎంతో కష్టపడాల్సి వుంటుంది. అందుకని బతుకు పంటను పొదుపు బాటలో పండిస్తేనే సమృద్ధిగా వుండి ఎంతో మేలుచేస్తుంది. ఈవారం 'విజ్ఞాన వీచిక'లో 'అంతరిక్షంలో అంతులేని బిలాలు' అనే అంశం ఎంతో ఆసక్తిని కలిగించింది. ధన్యవాదాలు. 'చల్లచల్లగా...' శీర్షికలో ద్రాక్షపండ్లు ఇచ్చే ఆరోగ్యం, రుచి, విటమిన్ల గురించిన వివరాలు అద్భుతం. 'చూద్దామా'లో ఈవారం



మంచుకొండల మధ్య.. స్విట్జర్లాండ్ అందాలు, అలనాటి వైభవం ముచ్చట గొలిపే అందాలను విరజిమ్ముతున్నాయి.

టి.వి.డి.ఎన్. సీతారామారావు,
విజయవాడ.

పది మంది పాటించేలా...

ఏప్రిల్ 4 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో 'అట్టమీది కథ' 'బతుకు ప్రియం... పొదుపు నయం' చదివాం. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పొదుపు నియమాలను ఎలా పాటిస్తే మనం కొంత ధనాన్ని వెనకేయొచ్చునో సోదాహరణంగా తెలుసుకున్నాం. వంటింటి ఖర్చును ఎలా నియంత్రించాలో, గ్యాస్‌ను ఎలా ఆదా చేయవచ్చో తదితరాలు సమగ్రంగా తెలుసుకుని పది మందికి వివరించారు. పెట్రోల్‌ను ఎలా ఆదా చేయాలి, షాపింగ్ ఖర్చు ఎలా పెట్టాలి, ఎలాంటి దుస్తులు సెలక్ట్ చేసుకోవాలి, కరెంట్ బిల్లు ఆదా కోసం ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఆరోగ్యంగా వుండాలంటే ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి, తదితరాలన్నీ సమూలాగ్రంగా తెల్సుకుని ఇప్పటినుండైనా పొదుపు మంత్రం పాటించాలని మేము, మరో పదిమంది పాటించేలా అందరం చర్చించాం.

కామిడి సతీష్‌రెడ్డి, శ్రీదేవి,
పరకాల, వరంగల్. ★



చింత చిగురు పచ్చడి

కావలసిన పదార్థాలు

లేత చింతచిగురు - 100గ్రా
పోపు సామాను - సరిపడా
ఎండుమిర్చి - 25 గ్రా
ఉప్పు - తగినంత
నూనె - చిన్న కప్పు

తయారు చేసే పద్ధతి

ముందుగా చింతచిగురును ఏరి శుభ్రంగా కడిగి వుంచుకోవాలి. కొంచెం నూనె కాచి అందులో ఎండుమిర్చి వేసి వేయించి తీయాలి. తర్వాత కడిగిన చింతచిగురును వేసి మగ్గబెట్టాలి. బాణలిలో కొంచెం నూనె వేసి ఇంగువతో పోపు పెట్టాలి. ఎండుమిర్చి, పోపు, ఉప్పు, పసుపు వేసి బాగా దంచి తర్వాత మగ్గిన చింతచిగురు వేసి గ్రైండ్ చేసుకోవాలి. కొంచెం నూనె వేడి చేసి ఆవాలు వేసి అవి చిటపటమన్న తర్వాత పచ్చడిలో వేసి కలపాలి. అన్నంతో కలిపి తినేటప్పుడు నెయ్యి వేసుకుంటే రుచిగా వుటుంది.



మామిడి చిలగడదుంపల పచ్చడి

కావలసిన పదార్థాలు

మామిడికాయలు - 2
చిలగడ దుంపలు - 6
నూనె - 100 గ్రా
ఎండుమిర్చి - 9
ఇంగువ - కొద్దిగా
ఉప్పు, పసుపు - తగినంత
మెంతులు - కొన్ని
ఆవాలు - 2 స్పూన్లు

తయారుచేసే పద్ధతి

మామిడికాయలను, చిలగడ దుంపలను శుభ్రంగా కడిగి చెక్కుతీసి తురుముకోవాలి. బాణలిలో నూనె కాగాక మెంతులు, మిర్చి, ఇంగువ, ఆవాలు వేసి వేయించుకోవాలి. వేయించిన మిర్చి మిశ్రమాన్ని మిక్సీలో వేసి నలగనివ్వాలి. తురిమిన కోరు, ఉప్పు, పసుపు వేసి మెత్తగా చేసుకోవాలి. తడి తగలకుండా వుంటే ఈ పచ్చడి రెండు రోజుల వరకు బాగుంటుంది.

రుచి

క్యాలిఫ్లవర్ పచ్చడి

కావలసిన పదార్థాలు

క్యాలిఫ్లవర్ - 1
పచ్చిమిర్చి - 50గ్రా
చింతపండు - 50గ్రా
వెల్లుల్లి - 10 రేకలు
కొత్తిమీర - చిన్నకట్ట

తయారుచేసే పద్ధతి

మంచి క్యాలిఫ్లవర్‌ను చిన్న ముక్కలుగా తరిగి వేడి నీటిలో కాస్త ఉప్పు వేసి కడగాలి. బాణలిలో నూనె వేసి పచ్చిమిర్చిని దోరగా వేయించి తీయాలి. తర్వాత క్యాలిఫ్లవర్ ముక్కలను వేసి పది నిమిషాలు మగ్గనివ్వాలి. మిక్సీలో మిరపకాయలు, ఉప్పు, చింతపండు మెత్తగా చేసుకోవాలి. తర్వాత మగ్గిన క్యాలిఫ్లవర్ ముక్కలను కూడా అందులో వేసి కచ్చాపచ్చాగా చేసి పోపు పెట్టాలి.



బీర తొక్కుతో పచ్చడి

కావలసిన పదార్థాలు

5,6 బీరకాయల తొక్కు
చింతపండు - చిన్నసైజు నిమ్మకాయంత
పచ్చిమిర్చి - 15
ఉప్పు - తగినంత
పసుపు - చిటికెడు
నూనె - 2 టేబుల్ స్పూన్లు
జీలకర్ర - 1 టీ స్పూన్
కరివేపాకు - 4 రెబ్బలు
తాలింపు సామాను - తగినంత

తయారుచేసే పద్ధతి

బీరకాయ పైతొక్కు తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి నీళ్లలో శుభ్రంగా కడగాలి. బాణలిలో నూనె వేడిచేసి కడిగిన బీరకాయ తొక్కును వేయించాలి. తర్వాత తాలింపు సామాను, కరివేపాకు వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిర్చిని కూడా వేయించాలి. గ్రైండర్‌లో మిరపకాయలు, ఉప్పు, వెల్లుల్లి, జీలకర్ర, నానబెట్టిన చింతపండు రసం వేసి మెత్తగా రుబ్బాలి. అందులో బీర తొక్కు కూడా వేసి మెత్తగా గ్రైండ్ చేసి పోపు పెట్టాలి. చింతపండుకు బదులుగా టమాటా వేసినా రుచిగా వుంటుంది. దీనికి లేత బీరకాయ తొక్కులు అయితే బావుంటుంది.



టి.జ్యోతి,
ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు.

అందరికీ మార్గదర్శకం

తాను ఎంచుకోబోయే జీవిత భాగస్వామి విషయంలో కూడా బంగారమ్మకు చాలా కచ్చితమైన, స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. కథలో ఒక చోట వాటిని ఈ కింది విధంగా వ్యక్తం చేస్తుంది.

"కార్మికులతో కలిసి మెలిసి వుండే అభ్యుదయవాది కావాలి. కేవలం తన బాగు తను చూసుకునే వాడు కాదు. పదిమందికోసం పాటుపడేవాడు అయి వుండాలి. ఆడవాళ్లను అణిచిపెట్టేవాడు కాకూడదు. సమాజంపట్ల బాధ్యతాయుతమైన వాడు కావాలి. జీవితంలో ఎన్నో బాధలు అనుభవించి, మరెన్నో బాధలు అధిగమించినవాడు అయివుండాలి" అని చెప్పడం వల్ల బంగారమ్మకు తాను ఎంచుకున్న లక్ష్యం, గమనం పట్ల స్పష్టత కన్పిస్తుంది.

'బంగారమ్మ కథ' చదువుతున్నంతసేపు అప్పటి చైనాలో మహిళ స్థితి కళ్లకు కట్టినట్లుగా కన్పిస్తుంది. పుట్టింది మొదలు బంధీలాగా పెరగడంతో పాటు, పెళ్లయ్యాక కూడా పరిస్థితి అంతే. అక్కడ ప్రేమ కన్నా పరువు ప్రతిష్టలకే గౌరవం.

బంగారమ్మ తాను జీవితంలో పోగొట్టుకున్నవన్నీ తిరిగి పొందేందుకు ప్రయత్నించడంతో పాటు ఉత్పత్తిలో మహిళలను భాగస్వాములను చేస్తుంది. చాంగై షేకుకు వ్యతిరేకంగా, విముక్తి సైన్యంలో భర్తలు చేరేందుకు అన్ని విధాలా వారిని సమాయత్తం చేయడంతో పాటు కుటుంబ బాధ్యతలు సర్వం మోయడానికి సిద్ధపడడం లాంటి అనేక అంశాలు చదువుతున్నంతసేపు గుండెకు హత్తుకుంటాయి.

"ఏ సామాజిక విప్లవమైనా అది చెడ్డది గానీ, మంచిది గానీ సర్వం కోల్పోయిన అశేష ప్రజానీకం తోడ్పాటు లేకుండా జరగదు. చైనాలో కమ్యూనిస్టులకు అక్కడి స్త్రీలు అలాంటి పునాదిగా దొరికారు. ప్రపంచంలో మరెక్కడా అంత పెద్ద సంఖ్యలో అంతటి నికృష్టమైన ప్రజానీకం లేదు. అలాంటి స్త్రీల హృదయాన్ని చూరగొనడం వల్లనే కమ్యూనిస్టులు విజయానికి మార్గాన్ని కనుగొనగల్గారు". 'బంగారమ్మ కథ' పుస్తకంలో రచయిత జాక్ బెల్డన్ వ్యాఖ్యలు పదే పదే చెవుల్లో గింగిరుమంటూ వుంటాయి.

చైనా మీద జపాన్ దాడి చేసేనాటికి బంగారమ్మకు పదిహేనేళ్లు. లిపాలో అనే కుర్రాడిని ప్రేమిస్తుంది. కానీ 'ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకుంటాను' అనే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఆనాటి చైనా సమాజంలో లేవు. ఆడపిల్లకూ స్వంత ఆలోచనలు, వ్యక్తిత్వం వుంటాయని, వారికీ మెదడుంటుందని, దానికీ స్పందనలుంటాయని గుర్తించని మొద్దుబారిన స్థితి నాటిది. సమాజ వత్తిడికి తలొగ్గి బంగారమ్మ విధిలేక తనకన్నా 20 సంవత్సరాలు పెద్దవాడైన చాంగ్‌ను పెళ్లి చేసుకుంటుంది. అడుగడుగునా తన ఇష్టాలను, కోరికలను చంపుకుని బతుకీడ్వాల్సి వస్తుంది. అత్త, మామ, భర్త, ఆడపడుచుల దాష్టీకాన్ని భరించడంతోపాటు ప్రతిరోజు దెబ్బలు తప్పేవి కావు. జీవచ్ఛవంలా బతుకుతున్న బంగారమ్మతో తల్లి "ఈ సమాజం అంటే నీకే కాదా నాకూ మంటేనమ్మా" అన్న మాటలు నాటి సమాజంలో మహిళల స్థితిని తెలియజేస్తున్నవి.

★★★

రంగారెడ్డి జిల్లాలో చిన్న పల్లెటూరు మాది. మా మేనమామ వెటర్నరీ డాక్టర్. డిగ్రీ పూర్తయ్యే వరకు తన దగ్గరే చదువుకున్నాను. మామయ్యకు 3 సంవత్సరాలకు ఒకసారి ట్రాన్స్‌ఫర్ అయ్యి కొత్త చోటికి పోస్టింగ్ రావడంతో నేను కూడా అన్ని ప్రాంతాలూ తిరుగుతూ చదివాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తిలో ఇంటర్ చదివాను. క్లాస్‌మేట్ పి.నిర్మల అప్పటికే ఎస్.ఎఫ్.ఐలో చురుకైన కార్యకర్త (ఇప్పుడు కర్నూలు జిల్లా ఐద్వా అధ్యక్షురాలు).

నిర్మలతో పరిచయం, స్నేహం, అప్పటివరకు తెలియని, ఊహకందని కొత్త ప్రపంచాన్ని నా ముందుంచింది. క్లాసులో ఆలోచనలు దగ్గరగా వున్న ఆరుగురు అమ్మాయిలం ఒక జట్టుగా ఏర్పడ్డాం. నిర్మలతో పాటు కొన్ని ఎస్.ఎఫ్.ఐ మీటింగు కార్యక్రమాల్లో పాల్గొనేవాళ్లం. కానీ ఇంట్లో తెలియనిచ్చేవాళ్లం కాదు. ఇల్లు, కాలేజీ తప్పితే వేరే వ్యాపకాలు వుండడానికి ఇంట్లో ఇష్టపడేవాళ్లుకాదు. సినిమాలు, షాపింగు ఎక్కడికెళ్లినా కుటుంబ సభ్యులతో వెళ్లాల్సిందే. నిర్మల మా ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని మెల్లగా కుటుంబ వ్యక్తిగా కలిసిపోవడం వల్ల తనతో కలిసి వెళ్లడానికి అభ్యంతర పెట్టేవాళ్లుకాదు.

కాలేజీలో ఏ చిన్న సమస్య, ఇబ్బందులు వచ్చినా ఎస్.ఎఫ్.ఐ నాయకుల ముందుంచేవాళ్లం. ఆ సమయంలోనే విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగాయి. ఎస్.ఎఫ్.ఐ ప్యానెల్‌ను గెలిపించుకోడానికి మావంతు కృషి చేశాము. ఎస్.ఎఫ్.ఐ గెలిచిన తర్వాత కాలేజీలో మొదటిసారిగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ సభ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాము. విద్యార్థులతోపాటు కుటుంబ సభ్యులనూ ఆహ్వానించాము. అందరి నుండి మంచి ప్రశంస వచ్చింది. ఇల్లు, కాలేజీ, కుటుంబం, బంధువులు అవే లోకంగా బతికిన నాకు నా స్నేహితుల పరిచయం వల్ల సమాజానికి ఉన్న మరో కోణాన్ని చూసే అవకాశం కల్గింది. హైదరాబాదులో డిగ్రీ చదివేటప్పుడు ఇద్దరం వేర్వేరు కాలేజీలు అయినప్పటికీ తరచూ కలుసుకుని అనేక విషయాలపై చర్చించేవాళ్లం. ఇంటర్‌లోని మిగతా నలుగురు స్నేహితులతో కలిసి అనేక విషయాలు కలబోసుకునేవారం.

నిర్మలను కలవడానికి వచ్చినప్పుడు తన బెడ్‌పై అనేక పుస్తకాలు కన్పించేవి. చిన్నప్పటినుండి ఇంటికి వచ్చే దినపత్రిక, వారపత్రికలు, నవలలు చదివే అలవాటున్న నేను, ఈ పుస్తకాలు చదవడం ప్రారంభించాను. "విన్నీ మండేలా, జెన్నీ మార్క్స్, బంగారమ్మ కథ, సంస్మృతులు" మొదలైన పుస్తకాలతో పాటు అనేక సైద్ధాంతిక పుస్తకాలు చదివాను. 'బంగారమ్మ కథ'లో బంగారమ్మ పడే బాధ, వ్యధ, ఆలోచనలు అన్నీ నేటి సమాజంలోని స్త్రీల స్థితికి అద్దం పట్టినట్లు అన్పించి అలా మనసులో ముద్ర వేసుకుంది.

నా ప్రజాతంత్ర ఉద్యమ గమనంలో కొత్తగా పరిచయమైన అనేక మంది మహిళలకు బంగారమ్మ కథను ఉదహరించాను. సమస్యలొచ్చినప్పుడు పిరికితనంతో పారిపోకుండా సంఘం అండతో పరిష్కరించుకున్న తీరు అందరికీ మార్గదర్శకం.

★★★

బంగారమ్మ భర్త చాంగ్ వ్యాపార నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్తాడు. నాలుగు గోడల మధ్య బంధీ అయి బానిస జీవితం గడుపుతున్న బంగారమ్మ అత్తగారి వూర్లోకి సైన్యానికి సంబంధించిన విముక్తి దళం వస్తుంది. జపాన్‌లో పోరాడుతున్న విషయం చెప్పడంతోపాటు బాధలు పడుతున్న మహిళలందరూ కలిసి సంఘం పెట్టుకోమని చెప్తారు. అందరు మహిళల్లాగే బంగారమ్మ మొదట "ఈ సంఘం వల్ల ఏమవుతుందిలే. మా కష్టాలు, బాధలు తీరేవా" అనుకుంటుంది. కానీ సంఘ కార్యదర్శి ఇచ్చిన అండతో ఆమెలో పిరికితనం, సంకోచం పోయి ధైర్యం వస్తుంది. స్వేచ్ఛలేని తన జీవితం, రోజూ ఎదుర్కొంటున్న దెబ్బలు, పీడనలు అన్నీ వారికి వివరిస్తుంది. వ్యక్తిగా తాను ఎదిరించలేని అన్యాయాన్ని సంఘం అండతో ఎదుర్కొంటుంది.

తన సమస్యను పరిష్కరించుకోవడమే కాక అనేక మంది బాధిత మహిళలకు ఆమె ఒక దిక్సూచిగా మారుతుంది. సంఘంలో చేరిన తర్వాత అనేక మంది యువతీయువకులకు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకునే విధంగా సహకరిస్తుంది. ప్రోత్సహిస్తుంది.

తాను ఎంచుకోబోయే జీవిత భాగస్వామి విషయంలో కూడా బంగారమ్మకు చాలా కచ్చితమైన, స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. కథలో ఒక చోట వాటిని ఈ కింది విధంగా వ్యక్తం చేస్తుంది.

"కార్మికులతో కలిసి మెలిసి వుండే అభ్యుదయవాది కావాలి. కేవలం తన బాగు తను చూసుకునే వాడు కాదు. పదిమందికోసం పాటుపడేవాడు అయి వుండాలి. ఆడవాళ్లను అణిచిపెట్టేవాడు కాకూడదు. సమాజంపట్ల బాధ్యతాయుతమైన వాడు కావాలి. జీవితంలో ఎన్నో బాధలు అనుభవించి, మరెన్నో బాధలు అధిగమించినవాడు అయివుండాలి" అని చెప్పడం వల్ల బంగారమ్మకు తాను ఎంచుకున్న లక్ష్యం, గమనం పట్ల స్పష్టత కన్పిస్తుంది.

'బంగారమ్మ కథ' చదువుతున్నంతసేపు అప్పటి చైనాలో మహిళ స్థితి కళ్లకు కట్టినట్లుగా కన్పిస్తుంది. పుట్టింది మొదలు బంధీలాగా పెరగడంతో పాటు, పెళ్లయ్యాక కూడా పరిస్థితి అంతే. అక్కడ ప్రేమ కన్నా పరువు ప్రతిష్టలకే గౌరవం.

బంగారమ్మ తాను జీవితంలో పోగొట్టుకున్నవన్నీ తిరిగి పొందేందుకు ప్రయత్నించడంతో పాటు ఉత్పత్తిలో మహిళలను భాగస్వాములను చేస్తుంది. చాంగ్ షేకుకు వ్యతిరేకంగా, విముక్తి సైన్యంలో భర్తలు చేరేందుకు అన్ని విధాలా వారిని సమాయత్తం చేయడంతో పాటు కుటుంబ బాధ్యతలు సర్వం మోయడానికి సిద్ధపడడం లాంటి అనేక అంశాలు చదువుతున్నంతసేపు గుండెకు హత్తుకుంటాయి.

చైనాలో స్త్రీల పోరాటానికి కమ్యూనిస్టులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించగలిగారన్నది వాస్తవం. చైనాలోని ఆడవాళ్ల బాధ, వ్యధ, నిరాశ విప్లవాగ్నిలో కలిసిపోయి వాటి స్థానే సంతోషం, సంతృప్తి, ఆశ అనే కొత్త భావాలు రూపొందాయి. ఇది మొత్తం ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

★

నిర్మలను కలవడానికి వచ్చినప్పుడు తన బెడ్‌పై అనేక పుస్తకాలు కన్పించేవి. చిన్నప్పటినుండి ఇంటికి వచ్చే దినపత్రిక, వారపత్రికలు, నవలలు చదివే అలవాటున్న నేను, ఈ పుస్తకాలు చదవడం ప్రారంభించాను. "విన్నీ మండేలా, జెన్నీ మార్క్స్, బంగారమ్మ కథ, సంస్మృతులు" మొదలైన పుస్తకాలతో పాటు అనేక సైద్ధాంతిక పుస్తకాలు చదివాను. బంగారమ్మ కథలో బంగారమ్మ పడే బాధ, వ్యధ, ఆలోచనలు అన్నీ నేటి సమాజంలోని స్త్రీల స్థితికి అద్దం పట్టినట్లు అన్పించి అలా మనసులో ముద్ర వేసుకుంది. నా ప్రజాతంత్ర ఉద్యమ గమనంలో కొత్తగా పరిచయమైన అనేక మంది మహిళలకు బంగారమ్మ కథను ఉదహరించాను. సమస్యలొచ్చినప్పుడు పిరికితనంతో పారిపోకుండా సంఘం అండతో పరిష్కరించుకున్న తీరు అందరికీ మార్గదర్శకం.

కవిత్వమ్

కుక్క కాటుకు?

ఓజోన్‌తో చెలగాటమాడి
చేతులు కాల్చుకున్నాను
పట్టుకోవడానికి ఇప్పుడు
ఒక్క ఆకు కూడా మిగల్లేదు
♦♦♦
నేరం చేసిన వారిని
స్వైన్‌ఫ్లూ రోగుల్లా చూద్దాం
పశ్చాత్తాపపు వ్యాక్సిన్
తప్పక తయారవుతుంది
♦♦♦
ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తులు అమ్మి
ఆస్ట్రేలియా హాస్పిటల్‌లో పోశాను
పట్నం పోయి
పళ్లూడగొట్టుకున్నట్లుగా!
♦♦♦
భూమధ్యరేఖ పొడవైందా?
దారిద్ర్య రేఖ పొడవైందా?
ప్రపంచీకరణ నేపథ్యంలో
పాఠశాల స్థాయి ప్రశ్న!
♦♦♦

అగ్నిపర్వతాన్ని చూచి
అణుబాంబు కనిపెట్టాం
గతి తెలియని లావా
మానవత్వంపై ప్రవహిస్తుంది
♦♦♦
ఎన్నో గిన్నిస్ గ్రంథాల్ని
ముద్రించాలేమో!
టీవీ ప్రకటనలు
చెప్పేవన్నీ నిజమైనట్లయితే
♦♦♦
'జూ' నమూనా చూద్దామని వెళితే
మ్యూజియం మూసి వుంది!
తెల్లారబోతుంటే కలగన్నాను
ఇరవైరెండో శతాబ్దంలోకి వెళ్లినట్లు
♦♦♦
తెలుగు మాట్లాడిన నేరానికి
మెడలో చెప్పుల దండ!
ఉలిక్కిపడి కళ్లు తెరిచాను
గాఢనిద్ర చెడిపోయింది
♦♦♦
'కష్టం' తినే కళ్లజోడు
పారవేసుకున్నాను
దీర్ఘదృష్టి దోషం తలెత్తి
సంతోష దృశ్యం మసకబారింది
♦♦♦
'ఎక్కడ వున్నా ఇక్కడే'
అంటుంది నేటి బుల్లిఫోన్
ఇక్కడే వున్నా ఎక్కడో
అంటుంది ఈ బుల్లిఫోను

- సోమిశెట్టి వేణుగోపాల్

ఉత్తరాల రాక్షసి

చీకటి శత్రువు కాదు
వెలుగు మిత్రుడు కాదు
పొడిచే పొద్దుతోనే కాదు
పారే సెలయేరుతో, కూసే కోకిలతో
రాలే పూలతో, కాలే కట్టెలతో
దేనితో ఎలాంటి అవసరం లేదు.
"ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం
రాత్రి, అర్ధరాత్రి, తెల్లవారుజాము"
అనే నియమాల పట్టింపు లేకుండా
ఎప్పుడు పడితే అప్పుడు
ఎక్కడ పడితే అక్కడ
ఊరుపేరు లేని ఉత్తరాలు ఎన్నో
బాధ్యత వీడని సైనికుల్లా
నాముందు శిరస్సు వంచి నమస్కరిస్తుంటే
మహారాజుననే గర్వంతో కాకుండా
మనిషిననే మానవతతో గుండెలకద్దుకున్నాను.
అక్షరాలన్నీ నలుపు.
పదాలన్నీ మృదువు.
పలికించే భావం మాత్రం ఎరుపు.
ప్రతి అక్షరం చూడాలనుకునేది
తుదిశ్వాసతో కొట్టుమిట్టాడే నా చావుని.
ప్రతి పదం కోరుకునేది
నిర్జీవమై ఏ చలనం లేని నాశనాన్ని.
వెన్నెలంత అందంగా ఆకాశం



ఆ క్షణం నా మనసులో నవ్వుతుంటే
వెండిమేఘం మాత్రం మంచుశిఖరంలా
నా కళ్లలో కరిగింది.
కోపం రాలేదు.
చించిపడేయాలనే కసి కలుగలేదు.
తప్పు వాటిది కాదు.
రాయబారం పంపిస్తున్న రాక్షసిది.
ఆ రాక్షసి అందమైన పేరు మృత్యువు.
అదెలా వుంటుందో ఎవరికీ సరిగ్గా తెలియదు.
రంగు రంగు సీతాకోకచిలుకలా
ఉంటుందనేవాడు మా తాతయ్య
ఆయనకీ వాటితో ఆడుకోవడం మహాసరదా!
కాదు పుష్ప మకరందాన్ని ఆస్వాదించే
తుమ్మెదలా ఉంటుందనేది మా బామ్మ
ఆమెకీ పువ్వులంటే పంచప్రాణాలు!
పై రెండూ కాదు పచ్చని పైరులా
ఉంటుందనేవాడు మా నాన్న
తనకీ పంటపొలాలంటే ఎంతో ఇష్టం!
ఇవేవీ కావు దేవుని సన్నిధిలా
వుంటుందని చెప్పేది మా అమ్మ
ఆమెకు దైవభక్తి ఎక్కువ!
తాతయ్య, బామ్మ, నాన్న, అమ్మ
అందరూ చెప్పినట్లుగా నాకెక్కడా కన్పించలేదు.
ఇప్పుడు నా ముందు వుంది
నాకు కనిపిస్తుంది
వుత్తరాల రాక్షసి.

- శ్రీకృష్ణ

చూద్దామా

అపురూప నగరం ఇస్తాంబుల్

టర్కీలోని అతి పెద్ద నగరం ఇస్తాంబుల్. ఆరు కొండలమీద కట్టిన ఈ నగరంలోకి అడుగుపెట్టిన వారు ఒక వింత లోకంలోకి ప్రవేశించిన అనుభూతిని పొందుతారు. అందమైన నిర్మాణాలతో, సుందరమైన మసీదులతో, విశాలమైన రోడ్లతో తీర్చిదిద్దిన ఈ నగరం సందర్శకులను ఎంతగానో అలరిస్తుంది. అపురూపమైన ఈ నగర అందాలు, దృశ్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి





టోప్‌కాపి



నీలి మసీదు



హగియా సోఫియా

అప్పట్లో ఈ నగరాన్ని రాజధానిగా చేసుకుని ఒట్టోమాన్ చక్రవర్తులు పరిపాలించారు. ఎంతో అందమైన ఈ భవనాల్లో ఎక్కువగా ఆ కాలంలోనే రూపుదిద్దుకున్నాయి. అప్పటి నుంచి ఎన్నోసార్లు శత్రువుల దాడులను ఎదొర్కొని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడింది ఇస్తాంబుల్.

హగియా సోఫియా

ఒకప్పుడు చర్చిగా, తర్వాత మసీదుగా, ప్రస్తుతం మ్యూజియంగా ఉన్న హగియా సోఫియాను పర్యాటకులు ఇస్తాంబుల్‌లో ముందుగా సందర్శించాల్సిన ప్రదేశంగా చెప్తారు. 1400 సంవత్సరాల క్రితం మొదట ఈ కట్టడం చర్చిగా ఆవిర్భవించింది. నాటి నుంచి మ్యూజియంగా మారిన నేటి వరకు అనేక సంఘటనలకు సాక్షిగా నిలిచిన ఈ కట్టడం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. మొదట్లో చర్చిగా నిర్మితమైన ఈ కట్టడం క్రైస్తవ భక్తులను విశేషంగా ఆకర్షించేది. శాంక్తా సోఫియా అనే ఈ చర్చి శత్రువుల దాడిలో ధ్వంసమైంది. ఆ తరువాత జస్టినియన్ అనే రాజు దీన్ని పునర్నిర్మించాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నట్టుగానే 532వ సంవత్సరంలో తమ అద్భుత శైలిలో చర్చిని పునర్నిర్మించారు. నగరం మధ్యలో నాలుగువైపులా నాలుగు మినారెట్‌లతో, అంబరాన్ని తాకుతున్నట్టనిపించేంత పెద్ద గోపురంతో హగియా సోఫియా రూపొందింది. ఈ గోపురం 101 అడుగుల వ్యాసార్థం, 108 అడుగుల ఎత్తు కలిగి చూపరులను కట్టిపడేస్తుంది. ఈ గోపురం చుట్టూ నాలుగు గవాక్షాలుంటాయి. తర్వాత దీన్ని హగియా సోఫియా చర్చి అని పిలవడంతో ఆ పేరే స్థిరపడిపోయింది. ఆ తర్వాత 1453వ సంవత్సరంలో ఇస్తాంబుల్ నగరం సుల్తాన్ మెహమెట్ పరిపాలనలోకి రావడంతో ఈ చర్చిని మసీదుగా మార్చాడు. అప్పటి నుంచి 1935 వరకు కూడా అది హగియా సోఫియా మసీదుగానే ఉంది. అయితే టర్కీ స్థాపకుడు అటాటర్క్ 1935లో దీన్ని మ్యూజియంగా మార్చారు.

ఈ మసీదును మ్యూజియంగా మారుస్తూ టర్కీ చారిత్రక, సాంస్కృతిక వైభవాల్ని తెలియజేసే అపురూప నిర్మాణంగా అటాటర్క్ దీన్ని పేర్కొన్నారు. పెద్ద పెద్ద డోమ్‌లతో, మినారెట్‌లతో నాటి వైభవాన్ని జ్ఞప్తికి తీసుకువచ్చే శిల్పకళా నైపుణ్యంతో శోభాయమానంగా ఉంటుంది. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో విశాలంగా నిర్మించిన హగియా సోఫియా సందర్శకులను నేటికీ విపరీతంగా ఆకర్షిస్తోంది.

నీలి మసీదు

మసీదులోపల నీలిరంగు రాతిఫలకాలు పరిచి ఉన్నందువల్ల దీనికి నీలి మసీదు అని పేరు వచ్చింది. ఇది హగియా సోఫియా పక్కనే ఉంటుంది. హగియా సోఫియా తర్వాత పర్యాటకులను అలరించే కట్టడం ఇది. ఆరు మినారెట్లతో ఆశ్చర్యం గొలిపే ఈ మసీదు టర్కీలోకెల్లా అతి పెద్ద మసీదు.

టోప్‌కాపి

ఇస్తాంబుల్‌లో నీలి మసీదు తర్వాత తప్పక చూడవలసిన ప్రదేశం టోప్‌కాపి రాజభవనం. ఒట్టోమాన్ చక్రవర్తులు దాదాపు 400 సంవత్సరాల పాటు ఈ భవనంలో నివాసం ఉన్నారు. నాటి రాజుల వైభవానికీ, ప్రాబల్యానికీ చిహ్నంగా నేటికీ ఉంది ఈ టోపికాప్ రాజభవనం. ఈ ప్యాలెస్‌లోని అంతఃపురంలో కాలు పెట్టగానే అదేదో వింత ప్రదేశంలోకి వెళ్లినట్లనిపిస్తుంది. ప్రస్తుతం దీన్ని కూడా మ్యూజియంగా మార్చేశారు. నిర్ణీత సమయాల్లోనే సందర్శకులను ఆహ్వానిస్తున్నారు.

ఇస్తాంబుల్ నగర జనాభా 70 లక్షలు. ఇక్కడ గల గలాతా బ్రిడ్జి అవతలివైపున ఎక్కువగా ఆసియా దేశస్తులు నివసిస్తారు. అక్కడ సందర్శకులు చూడాల్సినవి ఏవీ ఉండవు. గలాతా బ్రిడ్జికి ఇవతలి వైపున 67 వీధుల్లో నాలుగువేలకు పైగా షాపులతో కోలాహలంగా కనిపించే పెద్ద బజారు ఉంటుంది.

రకరకాల వస్తువులతో, వ్యాపారులు, వినియోగదారులతో ఎప్పుడూ కళకళలాడే ఈ బజారును తిలకిస్తే సందర్శకులు ఈ లోకాన్నే మర్చిపోతారు. వారు ఆ సందడిలో లీనమవుతారు. అయితే ఇస్తాంబుల్‌లో శాఖాహారులకు కొంచెం ఇబ్బందే. ఎందుకంటే ఇక్కడ మాంసాహారమే ఎక్కువగా లభిస్తుంది. అప్పుడే పట్టిన చేపలతో వీరు చేసే వంటకు ఇస్తాంబుల్ పెట్టింది పేరు. ఇక్కడి కరెన్సీని టర్కిష్ లీరాలు అంటారు.

★

సీరియల్

వియత్నాం గెరిల్లా



జరిగిన కథ:

బాబుకు పాలివ్వడానికి హావ్ సిద్ధమౌతుంది. ఇంతలోనే మామయ్య వచ్చి "బ్రిడ్జి ఎండ్ శిబిరంలోని వారు వస్తున్నారు" అని ఆమెకు చెప్తాడు. బాబును, హావ్‌ను రహస్య గృహంలోకి పంపి మూత వేస్తాడు. వాళ్లు వచ్చి నీ కోడలెక్కడని మామయ్యను అడుగుతారు. ఆయన బయటికెళ్లిందని చెప్తాడు. అప్పటికి బాబు పుట్టి ఆరు రోజులు. కొద్దిసేపటికి రెండు బాంబు పేలుళ్లు వినిపిస్తాయి హావ్‌కు. ఆ తర్వాత మామయ్య మూలుగులు వినిపిస్తాయి. సాయంకాలమైన తరువాత నెమ్మదిగా బయటికి వచ్చి హావ్ మామయ్య దగ్గరకు వెళ్తుంది. ఆయనకు కళ్ల నుండి రక్తం కారి గడ్డ కట్టి ఉంటుంది. హావ్ బాధతో కుంగిపోతుంది. నెమ్మదిగా మామయ్యను, థైను ఇంటికి తీసుకెళ్తుంది. ఒక సంవత్సరం తరువాత తన పథకం అమలు జరపడం కోసం బాబును, థైను టువాంగ్ అత్తయ్యకు అప్పజెప్పుంది హావ్. పిల్లలను విడిచిపెడుతున్నందుకు కాస్త ఆందోళన ఉన్నా టువాట్ దగ్గర ఉంచుతున్నందుకు కొంత తృప్తి పడుతుంది. పిల్లలను పెంచడం తన కర్తవ్యమని హావ్‌తో అంటుంది టువాట్. ఆ తరువాత....

13వ భాగం

మూలం: **బుయ్‌డక్ ఆయ్**

తెలుగు: **కొల్లి సత్యనారాయణ**

"ఈ వంద రూపాయలు మాత్రం వున్నాయి. ఇవి తీసుకో. బాధ్యత నీకు అప్పగిస్తున్నా. చేయవలసిన పని చాలా వుంది. నేను వెళ్లి వస్తాను" అన్నా.

"టువాట్ కళ్లు తుడుచుకుని ఆ డబ్బులు తిరిగి నా జేబులో పెట్టి, "ఖర్చులకు అట్టిపెట్టుకో హావ్. అవి తీసుకోను"

"పిల్లల్ని పెంచగల స్థోమత వుంది. నేనెవరిననుకున్నావ్? ఆ విధంగా మాట్లాడుతున్నావ్. జీతానికి పెంచే దాన్నికాను. ఉమ్మడి బాధ్యతలో నాకూ భాగముంది. నీవు చేసే పని నేను చేయలేను. అందుకని పిల్లల్ని నీ బదులు నేను పెంచాలి. అది నా బాధ్యత"

గొంతులో ఏదో అడ్డం పడినట్లు అయింది. ఆమె చేతుల్లో వాలిపోయాను. ప్రేమతో ఒకరి నొకరం కౌగిలించుకున్నాం. మెడకు కట్టిన గుడ్డ సరిచేసుకుని మూట భుజాన పెట్టుకుని బయలుదేరటానికి సిద్ధమయ్యాను. కానీ ఏదోపట్టి వెనక్కు గుంజుతున్నట్లు ఫీలయ్యాను. మూట కింద పడేసి గదిలోకి వెళ్లాను. పిల్లలిద్దరూ గాఢ నిద్రలో వున్నారు. వాళ్ల అమాయకపు ముఖాలపై దీపపు మసక వెలుతురు పడుతోంది. తెల్లారితే నన్ను వాళ్లు ఇంక చూడరన్న విచారంతో వాళ్ల వంక చూస్తూ చాలాసేపు నిలబడ్డాను. దుఃఖం పొర్లుకొచ్చింది. ముందుకు వంగి ఆఖరిసారిగా వాళ్లను ముద్దుపెట్టుకుని బయటికి వెళ్లిపోయాను.

మూట పట్టుకుని టువాట్ మల్బరీ తోటల చివరివరకూ నావెంట వచ్చింది.

ఇంటికి వెళ్లేసరికి నా కోసం ఎదురు చూస్తున్న జంగ్ కనిపించాడు. ట్రువాంగ్ కనపడనందుకు 'ట్రువాంగ్ ఎక్కడ?!' అని అడిగాను.

ఏర్పాట్లు చేయటానికి బయటికి వెళ్లాడు. నీ కోసమే ఇక్కడ వున్నా"

"పిల్లల్ని టువాట్ అత్తయ్యకు అప్పగించి వచ్చేసరికి కొంచెం ఆలస్యం అయింది"

"ఆలస్యం కాలేదులే. ఇప్పుడు పదిన్నర గంటలే అయింది. పిల్లలు ఎలా వున్నారు?"

"ఆరోగ్యంగానే వున్నారు. తమ్ముణ్ణి ఎట్లా ఆడించాలో థైకి తెలుసు"

"వాళ్లను గురించే ఎప్పుడూ తలుస్తూవుంటాను. సంవత్సరానికి తిరిగివచ్చి కలుసుకుంటానని చెప్పా. కానీ కలవలేకపోయాను"

తలొంచుకుని మౌనంగా నిలబడ్డా. నేను తెచ్చిన గుడ్డమూట హాయ్ చేతికి ఇచ్చి, జంగ్‌తో కలిసి టామ్ ఇంటికి బయలుదేరాం. ఆమె ఫ్రెంచి వాళ్ల తొత్తు భార్య. మేము పొలం దగ్గరకు వెళ్లేటప్పటికి ఐరన్‌బ్రిడ్జ్ మొగలో మా కోసం ఎదురు చూస్తున్న హాయ్ భార్య కనిపించింది. అందరం కలిసి టామ్ ఇంటికి బయలు దేరాం. టామ్ భర్త ఒక్కసారి సావో బీచ్‌లో నన్ను కలుసుకున్నాడు. వాళ్ల ఇల్లు బ్రిడ్జ్‌కి సుమారు వంద గజాల దూరంలో వుంది. ఆమెకు తాజా సూచనలు వివరించాను. వెంటనే ప్రయత్నాలు మొదలుపెట్టింది.

టామ్ బిడ్డను తీసుకుని హాయ్ అడ్డదారినపడి పొలంలోకి వెళ్లాడు.

జంగ్, ట్రువాంగ్‌లు గెరిల్లా దళానికి నాయకత్వం వహించి దళాన్ని బ్రిడ్జ్ దగ్గరకు తీసుకుపోయారు. నేను వాళ్లను అనుసరించాను. కటిక చీకటి. టూబూ సారా దుకాణంలో ఏం జరుగుతున్నదీ బ్రిడ్జ్ మొదట్లో నిలబడి స్పష్టంగా చూడవచ్చు! దుకాణం అంతా పెట్రోబాక్సు లైట్ వెలుగులో కనపడుతోంది. లోపల ఆనందంలో మునిగిన వారితో సందడిగా వుంది. వాళ్లంతా చీట్లపేక ఆటలో మునిగి వున్నారు. డబ్బులు వసూలు చేసే వాని గొంతు, సుంకం విధించే టూబూ భార్య గొంతు స్పష్టంగా విన్పిస్తున్నాయి. ఈ ఐరన్ బ్రిడ్జ్ ప్రాంతమంతా తమ సొంత ఎస్టేట్‌గా, ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని ఈ గుంపంతా విర్రవీగుతుంటారు. ఈ దుకాణానికి ఒక వైపున లాంగ్‌హంగ్ పోలీసు స్థావరం, మరొక వైపున సైనిక శిబిరం వున్నాయి. ఈ సారాయి దుకాణానికి రావడానికి, జూదం ఆడడానికి, తాగుడుకు, వ్యభిచారానికి టూబూ ముఠాకు పూర్తి స్వేచ్ఛ వుంది. వ్యభిచారిణుల నుండి, జూదం వల్ల తనకు కమీషన్ బాగా వస్తుందని టూబూ భార్య వీరిని ఆహ్వానిస్తూ వుంటుంది. ఒక్కొక్కప్పుడు తన దగ్గర పడుకోవడానికి భర్త వస్తే అంతకు ముందే తను లాభసాటిబేరంలో వుంటే మంచి అందగత్తెను తీసుకొచ్చి అప్పగిస్తూ వుంటుంది. ఆ రకంగా ఇద్దరూ సంతృప్తి పడుతూవుంటారు.

ఆ రోజు చీట్లాట చుట్టూ పెద్దగుంపే చేరింది. చీకటి పడినప్పటి నుంచి 'టూబూ' క్యాష్ పెట్టె

దగ్గర కూర్చున్నాడు. సుంకం వసూలు చేస్తూ అతని భార్య సహాయపడుతూవుంది.

'టామ్' ప్రసవ సమయంలో సహాయం చేశాను. ఆమె భర్త పేరు ప్రివెట్‌టాం. అతను సైన్యంలో పనిచేస్తున్నాడు. ఆ సమయంలో దుకాణంలో వున్నాడు. లోపలి నుండి మాకు సహాయం చేసేటట్లు ఏర్పాటు చేశాం. 'టామ్'లో చైతన్యం తీసుకురావటానికి ఎంతో శ్రమ పడ్డాను. ఎంతోకాలం ఖర్చుపెట్టాను. ఆ ఉద్యోగం మానమని భర్తను ఆమె వత్తిడి పెట్టేది. ఆ సమయంలో అనేక సైనిక క్యాంపులలో గ్రూపులు ఏర్పాటు చేశాం. కానీ హఠాత్తుగా కష్టాలు ఎదురయ్యాయి. మనవైపు తిప్పుకున్న సైనికులను ఇతర కేంద్రాలకు ఎందుకు బదిలీ చేశారో మాకు అర్థం కాలేదు. వాళ్ళను ఎక్కడికి బదిలీ చేసింది తెలుసుకోవటం చాలా కష్టమయింది. పూర్తి సమాచారం అందిన తరువాత ఆ సమాచారాన్ని జిల్లా కమిటీకి పంపించా. అచ్చటి నుండి రాష్ట్ర కమిటీకి ఆ సమాచారాన్ని అందచేశారు. బదిలీ అయిన సైనికులతో సంబంధాలు పెట్టుకోమని ఆయా స్థానిక కమిటీలకు రాష్ట్రకమిటీ సూచనలు పంపించింది. మన ఉద్యమం లేని చోట్ల మినహా మిగిలిన చోట్ల మన శ్రమ వృధాకాలేదు. ఒక్క విషయం మాత్రం గుర్తు పెట్టుకో. శత్రువును మనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేయని ప్రాంతమంటూ లేదు. కొత్తగా వచ్చిన సైనికులలో కూడా మన ప్రచారం ప్రారంభమయ్యింది. అయితే అంతగా ఫలితం రాలేదు. అందువలనే 'వియత్నమీయులు వట్టి వాగుడుకాయలు. నేనిక్కడ వున్నంత వరకూ మీకెలాంటి భయమూ లేదు. సైనిక శిబిరంలో వుండండి. నెలాఖరుకు జీతాలు యిస్తాను' అని టూబూ వాళ్ళకు చెబుతూ వుండేవాడు.

ఆ రోజున సాయుధ ప్రచార దళం లోపలి నుండి అందే సహాయంపై ఆధారపడి ఆ కార్యక్రమం చేపట్టటం జరగలేదు. పనిలో నీకు కొంత అనుభవం కావాలి. అనుభవం వుంటే నీవు బాగా అర్థం చేసుకోగలవు. సాయుధ ప్రచారదళం శత్రుస్థావరాలమీద కేవలం ప్రచారం కోసమే లౌడ్ స్పీకర్ ఉపయోగించదు. చెబుతున్న మాటలకు తోడు తన శక్తిని కూడా చూపెడుతుంది.....

'హావ్' ఉత్సాహంగా ప్రసంగించింది. ఆమె మోములో మార్పు గమనించాను. కళ్ళు తీవ్రంగా ప్రకాశిస్తున్నాయి. సిద్ధాంత పాఠాన్ని నాకు బోధిస్తోంది. ఈ సిద్ధాంతం జీవితం నుండి పుట్టింది. శత్రువు పట్ల ద్వేషం అనేది ఒక జ్వాల అనీ, అది విపరీతమైన శక్తితో దహించివేస్తుందనే సత్యం ఆ సమయంలో మాత్రమే నాకు తెలిసింది. తనకు కొద్దికాలం మనశ్శాంతిని కలిగించే తన ప్రియమైన పిల్లలను మరొకరి పెంపకంలో ఎందుకు అట్టిపెట్టిందో ఇప్పుడుగానీ నాకు అర్థం కాలేదు.

"తరువాత ఆ రాత్రి ఏమి జరిగింది?" అని అడిగాను. 'హావ్' సరేనన్నట్లు తలవూపి యిలా చెప్పసాగింది. భర్త 'టామ్'ను పిలవటానికి అతని భార్య మా దగ్గర నుండి దుకాణం దగ్గరకు వెళ్ళింది. భార్యను చూడగానే ఎందుకు వచ్చిందో 'టామ్' కు అర్థమయింది". "నా బిడ్డకు జ్వరం వచ్చింది. నేను వెళ్తున్నాను" అని మిగిలిన వాళ్ళతో అన్నాడు.

మంచి ఆటగాడు వెళ్తున్నందుకు 'టూబూ' భార్య విచారించి "ఫర్వాలేదులెద్దు. కొద్దిపాటి జ్వరానికే అంత ఆదుర్దా ఎందుకు? అదే తగ్గుతుంది. ఆడు" అని వత్తిడి పెట్టింది.

కొద్ది నిమిషాలలో తిరిగి వస్తానని వాగ్దానం చేసి 'టామ్' దుకాణం నుండి బయటికి వచ్చాడు. తోటి సైనికులిద్దరికీ కనుసైగ చేసి తుపాకి భుజానికి తగిలించుని వెళ్ళిపోయాడు. మిగిలిన ఏడుగురు సైనికులు, టూబూ దంపతులు ఆట కొనసాగిస్తున్నారు. హోటల్‌ను చుట్టు ముట్టమని జంగ్ తన దళ సభ్యులకు ఉత్తర్వులిచ్చాడు. ముగ్గురు గెరిల్లాలను వెంట బెట్టుకొని 'టామ్' హోటల్ లోపలికెళ్ళి జూదగాళ్ళకు తుపాకులు ఎక్కుపెట్టారు. 'టూబూ' పరుగు లంకించుకున్నాడు. కానీ గెరిల్లాల్లో ఒకరు అతణ్ణి పట్టుకున్నాడు. తప్పించుకోవటానికి ఆ ముఠాకు అవకాశం చిక్కనందున అందరూ చేతులెత్తారు. వాళ్లందరినీ గెరిల్లాలు బ్రిడ్జి మొగ దగ్గరకు తీసుకెళ్తూ వుంటే నేను కలిశాను. కొద్ది నిమిషాల తరువాత 'టూబూ' భార్య నిలబడి అక్కడి నుండి కదలనని భీష్మించింది. తుపాకులు ఎక్కుపెట్టినా మౌనంగానే వుండిపోయింది. సైనిక శిబిరం ప్రాంతంలో మేము తుపాకులు కాల్చబోమని ఆమెకు తెలుసు. లావుగావున్న ఆమెను గుంజుకుపోవటానికి గెరిల్లాలు ప్రయత్నించారు. మొత్తం మీద అడ్డరోడ్డువరకు ఆమెను తీసుకెళ్ళగలిగారు. అక్కడికి వెళ్ళగానే, బోర్లా పండుకుని పందిలా గీ పెట్టసాగింది. ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన ఎక్కువైంది. హఠాత్తుగా 'జంగ్' ఆమె దగ్గరకు వచ్చాడు. పిస్తోలును తలకు ఆనించి పట్టుకున్నాడు. 'టాప్' అన్న శబ్దం మాత్రం విన్పించింది. ఏజెంటుగా పనిచేస్తున్న ఆమె ప్రాణాలు విడిచింది.

"మిత్రమా! పని అయిపోయింది. ఈ రాత్రికి మల్బరీ పొలాల్లోకి వెళ్ళి పోతాను" అని 'జంగ్'తో చెప్పా. 'జంగ్' నా వంక చూసి కాసేపు వుంటే నేనూ వస్తాను" అన్నాడు.

"నీవు కూడా తిరిగి వెళ్తున్నావ్ అవునా?"

"కొంచెం పనుంది. ఈ రాత్రికి 'బీచ్'లో వుండవలిసి వస్తుంది"

క్షణంలో ఆలోచించి "అయితే వుంటా" అన్నా.

"కొన్ని పనులకు ఏర్పాట్లు చెయ్యాలి. చీకటి పడిన తరువాత బయలు దేరాం"

కొద్దిసేపు నిలబడి ఆలోచించి "అయితే ఆలస్యం అవుతుంది. పిల్లల్ని చూడటానికి తొందరగా వెళ్ళాలి" అన్నాను.

ఉండమని 'జంగ్' వత్తిడి చేయలేదు. అయితే త్వరగా వెళ్ళమని చెప్పి వెళ్ళిపోయాడు.

"ఆలస్యం ఎలాగూ అయ్యింది. నీ కోసం వుంటాను. ఇద్దరం కలిసి వెళ్దాం"

'హేయ్' దగ్గర సెలవు తీసుకొని యిద్దరం బయలుదేరాం. 'హేప్'లో' దాటేసరికి చంద్రుడు పడమటి దిక్కుకు మళ్ళాడు. చంద్రకాంతి పడి చెట్ల ఆకులు గ్రీజు పూసినట్లు తళతళ మెరుస్తున్నాయి. సావో చెట్లు వెన్నెలలో స్నానం చేస్తున్నట్లుగా వున్నాయి. చెట్ల కొమ్మల సందులగుండా వస్తున్న చల్లని చంద్రుని కిరణాలు రోడ్డుపై పడుతున్నాయి. రోడ్డకిరువైపులా వున్న పంటపొలాల నుండి కమ్మని వాసన కొడుతుంది. మౌనంగా యిద్దరం ఒకరి పక్కన ఒకరం నడుస్తున్నాం. ఎవరం మాట్లాడటం లేదు. సంవత్సరం క్రితం బండిలో ప్రయాణం చేస్తున్నప్పుడు సహజంగా మాట్లాడుకున్నాం. కానీ పరిచయం అయిన తరువాత నోటికి తాళం వేసినట్లుగా వుంది. మొదట్లో కలిసినప్పుడు కలవరపడ్డాను. ఇప్పుడు అది భయంగా మారింది. అతను నా జీవితంలో ప్రవేశించాడు. మరచిపోవాలని విశ్వప్రయత్నం చేశాను. చివరకు లొంగిపోయాను. అందువల్ల ఒక్కొక్కప్పుడు మనశ్శాంతి కలిగేది. కానీ అది అట్టే కాలం వుండేది కాదు. మళ్ళీ ఆందోళన ఆవరించేది.

మౌనాన్ని భగ్నం చేస్తూ "హావ్ పిల్లల్ని మరొకరికి అప్పగించినందుకు విచారంగా వుందా?" అని 'జంగ్' అడిగాడు.

"నా హృదయం క్షోభపడింది. నెమ్మదిగా దానికి అలవాటు పడగలనా అన్న అనుమానం కలుగుతోంది. పరిస్థితులు ఈ విధంగానే కొనసాగితే నాలో ప్రతిఘటన శక్తి నశించిపోతుందేమోనన్న భయం కలుగుతుంది"

'జంగ్' నా వంక చూసి జుట్టు సరిజేసుకుంటూ "పిల్లలకు దూరంగా వున్నానని చెబుతున్నావ్. కానీ, వాస్తవానికి అంత దూరంగా లేవు. సులభంగా వాళ్ళను కలుసుకోవచ్చు. ఈ వేళ చూడటానికి పోతున్నావు. మరి నా సంగతో! మా చిన్న అమ్మాయిని తిరిగి ఎప్పుడు చూస్తానో చెప్పలేను. విజయ దినోత్సవం వరకు సాధ్యం కాదేమో" అన్నాడు.

000

'ట్రువాంగ్' యింతకుముందే 'జంగ్' చరిత్రంతా చెప్పాడు. మీ అమ్మాయి వాళ్ళ అమ్మమ్మ దగ్గర వుంటున్నదని లోగడ చెప్పావు. పాప బాగుందా?" అని అడిగా.

ఆ ప్రశ్నకు 'జంగ్' సమాధానం చెప్పలేదు. నడుస్తూనే వున్నాడు. అయితే కొంచెం విచారంగా వున్నట్లు కనిపించాడు.

(ఇంకావుంది)





లెక్కకు మించిన లక్క లాభాలు

మనకు తెలియకుండానే మన నిత్యజీవితంలో అడుగడుగునా లక్కను ఉపయోగిస్తాం. అద్దకం రంగుగానూ, టాబ్లెట్ల పైపూతగానూ, ఫర్నీచర్ తయారీలో వాడే పెయింట్లలోనూ, విద్యుచ్ఛక్తి పరిశ్రమలలో ఇన్సులేటర్లుగానూ, లెదర్ దుస్తుల్లోనూ, రబ్బరు ఉత్పత్తుల్లో కీలక పదార్థంగానూ, శిలలమీద రాసే సిరాగానూ, సౌందర్యసాధనాల్లోనూ, ఫుడ్ కలర్‌గానూ, చాక్‌లెట్ల తయారీలోనూ, రకరకాల బొమ్మలను పాలిష్ చేసేందుకు... ఇలా ఎన్నో రకాలుగా మనం లక్కను ఉపయోగిస్తున్నాం. మరి ఇంతగా మనలో కలిసిపోయిన లక్క మనకు ఎలా లభిస్తోంది? ఎక్కడి నుండి వస్తోంది? వంటి విషయాల గురించి ఈ వారం

జెనరా మెటాటాచర్డియా, లాక్సిఫెర్, టాకోర్డియెల్లా, ఆస్ట్రోటాకర్డియా, ఆఫ్రోటాకర్దినా, టాకర్దినా వంటి కీటక జాతులు స్రవించే ఎర్రటి జిగురులాంటి పదార్థమే లక్క. అందులో 'లాక్సిఫెర్ లక్క' అనే కీటకం లక్కను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఈ కీటకాలను కొన్ని రకాల ప్రత్యేకమైన చెట్ల మీదకు పంపుతారు. ఆ చెట్లపై అవి స్రవించిన జిగురు కొమ్మలను నరికి స్టిక్ లక్కను తయారుచేస్తారు. ఈ కీటకాలు ఎక్కువగా ఉత్తరభారతంలో ఉంటాయి. మనదేశంలో ధాక్, బెర్, కుసుమ్ అనే చెట్లు ఈ కీటకాలకు జీవనాధారం. చైనాలో హైబిస్కస్ జాతికి చెందిన చెట్లు ఈ కీటకాలకు ఆధారం.

లక్క దశలు

చెట్ల కొమ్మలనుండి వేరు చేసిన లక్కను క్రూడ్ లాక్ అంటారు. దాన్ని చిదిపి జల్లించి కీటకాల భాగాలను వేరు చేస్తారు. ఆ తరువాత దాన్ని కడిగి ఎండబెడతారు. దాన్ని సీడ్ లాక్ అంటారు. సీడ్‌లాక్ ఆల్కహాల్‌లో కరుగుతుంది. సీడ్‌లాక్‌లో 3-5 శాతం మలినాలుంటాయి. వాటిని తొలగించడానికి వేడి చేసి శుభ్రం చేస్తారు. ఆ విధంగా చేసిన దాన్ని షెల్లాక్ అంటారు. దాన్ని బటన్స్ రూపంలోకి మార్చి మార్కెట్‌కు తరలిస్తారు. ఈ దశలో ఉన్న లక్కను బటన్‌లాక్ అంటారు. 18వ శతాబ్దంలో అమెరికలో తుపాకీల తయారీలో దీన్ని ఉపయోగించేవారట.



ఎక్కడెక్కడ పండిస్తారు?

లక్కను ఉత్పత్తి చేయడంలో మనదేశమే ముందుండేది. అంతేకాదు పెద్ద మొత్తంలో విదేశీమారక ద్రవ్యాన్ని కూడా ఆర్జించిపెట్టేది. కొన్ని లక్షలమందికి జీవనాధారంగా ఉంది. బంగ్లాదేశ్, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్, వియత్నాం, చైనా దేశాలలోనూ లక్కను పండిస్తున్నారు. మనదేశంలో అస్సాంలో (జార్ఖండ్) లక్కను ఎక్కువగా ఉత్పత్తి చేస్తారు. చత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, బెంగాల్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల్లోనూ లక్కను ఎక్కువగా పండిస్తున్నారు.

మనదేశంలో కొద్దికాలంగా వర్షాభావ పరిస్థితిని తట్టుకోలేక ఈ కీటకాలు చనిపోతున్నాయి. దాంతో వీటిపైనే ఆధారపడి జీవిస్తున్నవారు నిరాశ్రయులవుతున్నారు.

లక్క కీటకాలను, వాటి ఉత్పత్తులను ప్రాచీన కాలం నుంచి ఉపయోగించుకుంటున్నాం. కెర్, గాల్వర్ మొదటి సారిగా 1872లో ఈ లక్క విలువను శాస్త్రీయంగా తెలియజేశారు. ఈ లక్క నుంచి ముఖ్యంగా మూడు రకాల ఉత్పత్తులను తయారుచేస్తున్నారు. అవి లాక్ డై (రంగు), లాక్ వాక్స్ (మైనం), లాక్ (లక్క).

లక్క - కీటకాలు

'స్కేల్ ఇన్‌సెక్ట్‌గా' పిలిచే ఈ లక్క కీటకాలు తమ పొడవాటి నోటి భాగాల ద్వారా చెట్ల రసాన్ని ఆహారంగా తీసుకుంటాయి. ఈ సమయంలో తమ శరీరం నుండి ఎర్రని జిగురు పదార్థాన్ని స్రవిస్తాయి. అదే వాటి శరీరం మీద దృఢమైన కవచంలా ఏర్పడుతుంది. అది శత్రువు బారి నుండి వాటిని

కాపాడుతుంది. అయితే గాలి వెళ్లేందుకు మాత్రం చిన్న రంధ్రం ఉంటుంది. ఈ లక్క ఎక్కువగా ఆడ కీటకాల నుంచే ఉత్పత్తి అవుతుంది. మగ కీటకాలు 1.2 నుంచి 1.5 మిల్లీమీటర్ల పొడవుంటాయి. అవి గోధుమరంగు లక్కను ఉత్పత్తి చేస్తాయి. ఆడ కీటకాలు మగవాటి కంటే పొడవుగా 4-5 మిల్లీమీటర్లు పొడవుంటాయి. ఎక్కువ సంఖ్యలో గుడ్లు పెట్టేందుకు ఆడ కీటకాలు తమ శరీర పరిమాణాన్ని పెంచుకుంటాయి. ఆ పెట్టిన గుడ్లకు ఎండ తగలడం కోసం దాని శరీరం నెమ్మదిగా కుంచించుకుపోతూ చివరకు అవే అంతమవుతాయి.

దాదాపు మూడులక్షల కీటకాలు ఒక కిలో లక్కను ఉత్పత్తి చేస్తాయి. ఈ కీటక జీవితకాలం కేవలం 6 నెలలు మాత్రమే. ఈ కొద్దికాలంలోనే గుడ్డు, లార్వా, ప్యూపా, కీటకం అనే నాలుగు దశలుంటాయి. ఒక చెట్టు నుంచి ఏడాదికి రెండు లక్కపంటలను పండించవచ్చు. ఫలదీకరణం చెందిన ఆడ కీటకాలు 200 నుంచి 500 గుడ్లను పెడతాయి. ఇవి దాదాపు 0.5 మిల్లీమీటర్ల పొడవుంటాయి. గుడ్లు పెట్టిన ఆరువారాలకు అవి కీటకాలుగా మారతాయి. మగకీటకాలు పూర్తిగా రూపాంతరం చెందిన తరువాత ఆడవాటితో కలయిక చెందిన అనంతరం మరణిస్తాయి.

ఆడకీటకాలు పూర్తిగా రూపాంతరం చెందవు. అందువల్ల అవి కదలలేవు. కళ్లు, రెక్కలు రాకుండా నోటిభాగాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయి. అందుకే అవి చెట్టుకు అతుక్కునే ఉంటాయి.

ఆహారంలోనూ.. లక్క

గుడ్లను పెట్టే సమయంలో ఆడకీటకాల అండాశయాలు మంచి ఎరుపు రంగులో ఉంటాయి. ఆ సమయంలో వాటి నుంచి జిగురు వేరు చేసి దాంతో రంగును తయారుచేస్తారు. దాన్నే లాక్ డై అంటారు. దీన్నే ఫుడ్‌కలర్‌గా ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తారు.

లక్క



తన గుండా వేడిమిని ప్రవహించనీయదు. లక్కను నగల తయారీలో (వాటి ఆకారం పాడవకుండా ఉండేందుకు) వాడతారు. పెయింట్లు, పాలీష్‌లకు వాడే వస్తువులలోనూ దీన్ని ఉపయోగిస్తారు. ఇంకా సీలింగ్ వాక్స్‌లా కూడా ఉపయోగిస్తారు

పండించడం సులభమే

లక్క పంటను పండించడం చాలా తేలికే. ఒకసారి ఆడ కీటకాన్ని చెట్టు మీదకు పంపితే తరువాత పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. అయితే లక్క నాణ్యత కీటకాలు ఆధారం చేసుకున్న చెట్టును, వాతావరణాన్ని బట్టి ఉంటుంది. లక్క పురుగులు స్రవించే జిగురు మీద, దాన్ని శుభ్రం చేసే విధానం మీద ఆధారపడి ఉంటుంది.

శ్రమ తక్కువే!

ఎక్కువ శ్రమ లేకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని అందించగల పంటగా లక్కను చెప్పుకోవచ్చు. లక్క ఉత్పత్తిని మరింత పెంచేందుకు రాంచీలో 'ఇండియన్ లాక్ రీసెర్చి ఇనిస్టిట్యూట్'ను, కోల్‌కత్తాలో 'షెల్లాక్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్(ఎస్.ఇ.పి.సి)'ను ఏర్పాటు చేశారు. లక్క ఉత్పత్తిని దేశవ్యాప్తం చేయాలని ఎస్.ఇ.పి.సి ఉద్దేశ్యం. మనదేశంలో ఈ లక్క కీటకాలకు ఆతిథ్యమివ్వగల 50 లక్షల చెట్లు వృథాగా ఉంటున్నాయి. ఎక్కువ పొలంలేని రైతుల కోసం పొదలుపొదలుగా పెరిగే చెట్లను అభివృద్ధి చేసేందుకు ఆ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఎకరాకు 3 కింటాల లక్కను ఉత్పత్తి చేయగలిగితే 2 నుంచి 3 లక్షలవరకు ఆదాయాన్ని పొందవచ్చని ఎస్.ఇ.పి.సి సంస్థ చెబుతోంది. అయితే ఈ పంటకు కావలసిన నీరు సరిగా ఉండాలంటే వరుణుడి దయ కూడా ఉండాలి మరి.

మొదట్లో తిండి కూడా కరువైన కొంత మంది ఈ లక్క పంట మీదే లక్షాధికారులైనవారున్నారు. మధ్యప్రదేశ్‌లో షాహ్‌డోల్ జిల్లాలోని నైగాయ్ గ్రామం ఉంది. ఒకప్పుడు వారికి పూట గడిచేది కాదు. రాజీవ్‌గాంధీ వాటర్ షెడ్ మిషన్ వారు వారి జిల్లాలో లక్కను పండించడంలో శిక్షణ ఇప్పించారు. పలాష్ చెట్ల విత్తనాలను కొనేందుకు రుణం అందించారు. దాంతో వారు పలాష్ చెట్లను నాటి లక్క పురుగులను పెంచి లక్క పంటను పండించారు. అదే వారిని లక్షాధికారులుగా మార్చింది.

ఈ సూక్ష్మజీవులకు శత్రువులు లేకపోలేదు. ఉడుతలు, ఎలుకలు, కోతులు వంటివి వాటి జీవనం కోసం ఈ కీటకాల మీద ఆధారపడతాయి. తీవ్ర ఉష్ణోగ్రత, అతి వర్షాలు, తీవ్రమైన మెరుపులు, గాలిలో ఎక్కువ తేమ వంటివి కూడా, లక్క కీటకాలకు ప్రమాదం.

ఈ కీటకాలు విలువైన ఉత్పత్తులను మనకందించడమే కాకుండా ప్రకృతిని కూడా అందంగా ఉంచుతాయి.

★



సుడోకు

ఫ్రెండ్స్... మీకు సుడోకు గురించి తెలుసు కదా? ఏంచేయాలంటే అడ్డంగా, నిలువుగా ప్రతి లైనులోనూ, లోపలి చతురస్రంలోనూ ఒకటి నుండి తొమ్మిది వరకు అంకెలు ఒకసారి మాత్రమే వచ్చే ట్టు ఖాళీ గళ్లను నింపాలి.

	7					8		
			2		4			
		6					3	
			5					6
9		8			2		4	
	5			3		9		
		2		8			6	
	6		9			7		1
4					3			

ఊలు కావాలంటే...!



నేర్చుకుందాం



ఏంటది?

హాయ్ ... కింది చిత్రంలో ఎవరు కనిపిస్తున్నారు. పరిశీలనగా చూసి చెప్పండి. తొందరేం లేదు. ఇద్దరు చిన్నారులు కుక్కపిల్లతో ఆడుకుంటున్నారా! ఒకే! ఇంకా అక్కడ ఏదో వుంది. పుస్తకాన్ని రెండు చేతులతో దూరంగా పట్టుకుని చూడండి. అప్పుడు మీకేదో కనిపిస్తుంది. తెలీకపోతే మా జవాబు చూడండి.

చిత్ర విచిత్రం

తేడాలు చెప్పాలోచ్

కింద వున్న రెండు బొమ్మల్లో 6 తేడాలున్నాయి. అవేంటో, ఎక్కడున్నాయో చెప్పండి.





O	P	B	P	P	P	E	L	K	C	I	P	V	O	T	A	T	O	P
W	R	A	E	E	K	E	P	R	E	S	E	R	V	E	P	U	O	S
A	G	A	S	M	A	L	A	M	A	A	P	I	A	F	E	E	B	S
B	R	S	N	T	C	C	N	S	P	C	B	C	P	C	C	N	E	P
V	R	T	C	G	A	A	H	V	P	T	H	E	T	R	M	L	N	I
M	Z	E	Y	P	E	T	N	I	L	T	E	O	E	O	E	R	I	N
V	G	W	A	B	M	T	R	D	E	V	N	A	C	T	M	W	W	A
N	R	I	D	D	V	P	U	E	Y	E	M	L	T	O	A	A	R	C
E	T	E	D	A	L	A	M	R	A	M	R	U	A	T	L	E	T	H
K	N	O	I	N	O	Q	L	V	K	C	C	A	E	E	T	A	V	O
C	P	I	N	E	A	P	P	L	E	E	L	R	G	T	R	A	T	C
I	T	I	A	D	O	S	E	P	C	L	Y	E	U	U	E	E	O	E
H	A	B	S	N	A	E	B	R	E	E	B	B	C	C	S	C	C	C
C	P	C	A	E	I	K	O	O	C	E	F	A	F	J	A	S	N	H
L	R	O	N	N	L	Z	V	G	G	V	B	I	U	R	Y	K	W	E
E	I	F	O	K	A	J	H	G	A	B	S	I	R	R	W	M	E	E
M	C	F	L	L	V	N	S	R	A	H	C	O	U	L	P	V	L	S
O	O	E	E	I	A	R	A	G	C	E	T	P	V	I	G	A	J	E
N	T	E	M	M	C	H	E	M	O	O	R	H	S	U	M	D	P	V

ఎక్కడున్నాయో...!

చిన్నారులూ....కింద 20 రకాల తిండి పదార్థాల పేర్లు వున్నాయి. అవి పైనున్న బాక్సులో అడ్డంగానో, నిలువుగానో ఎలావున్నా సరే గుర్తుపట్టి సున్నా చుట్టండి. 1.apple 2.banana, 3.beans, 4.bread, 5.butter, 6.cabbage, 7.cake 8.candy, 9.carrot, 10.cheese, 11.chocolate, 12.coffee, 13.cream, 14.eggs, 15.fish, 16.juice, 17.lemon, 18.melon, 19.milk, 20.orange.

కనిపించాయా...

పిల్లలూ... పైనున్న బొమ్మను చూడండి. అందులోనే మరికొన్ని వస్తువులు దాగి వున్నాయి. వాటిని వెతికి పట్టుకోండి. అవేంటంటే సీతాకోకచిలుక, కప్ప, నిచ్చెన, గుడిసె, చేతి తొడుగు, ఎన్వలప్ కవర్, టార్చిలైటు, చేప, పక్షి, క్యాలిఫ్లవర్, పెన్ను.

చేపను తిప్పగలరా?



నేస్తాలూ! పక్కన అగ్గిపుల్లలతో చేసిన చేపపిల్ల వుంది చూశారా! అది ఇటు తిరిగి వుంది కదా. అయితే అటువైపుకు తిప్పాలి. అందుకోసం మూడు అగ్గిపుల్లలను మాత్రమే కదిలించాలి. మరి ఆలస్యమెందుకు?

జవాబులు

తేడాలు ఎక్కడున్నాయో:

1. ఇంజన్ మొదటి కిటికీ, 2.ఇంజన్ నుండి వస్తున్న పొగ, 3.మొదటి బోగీపై వున్న గుర్తు, 4మొదటి బోగీపైన వున్న గిఫ్ట్ ప్యాక్ రిబ్బన్, 5. ఇంజన్ చిమ్నీ 6. చివరిబోగీకివున్న కొక్కెం.

ఏంటది?... పులి

చేపను తిప్పగలరా?...:



కనిపించాయా...:



సుడోకు....:

2	7	9	3	1	6	8	5	4
3	8	5	2	7	4	6	1	9
1	4	6	8	5	9	2	3	7
7	2	4	5	9	1	3	8	6
9	3	8	7	6	2	1	4	5
6	5	1	4	3	8	9	7	2
5	9	2	1	8	7	4	6	3
8	6	3	9	4	5	7	2	1
4	1	7	6	2	3	5	9	8



> షాపింగ్ అనే మాటను సరదాగా వాడుతుంటాంగాని పుస్తకాల షాపులకు అది వర్తించదు. వినోదంకన్నా వికాసం ప్రధానంగా సాగే ప్రక్రియ పుస్తకశాలల సందర్శన. అభిరుచి, ఆసక్తి వుంటే పుస్తకాలయాన్ని సందర్శించకుండా వుండడం దుర్లభం. సమాజస్థాయి, విద్యాభివృద్ధి, నాగరికత, సామాజిక చైతన్యం, సాంకేతిక పరిజ్ఞానం, సంపద పెరిగేకొద్దీ పుస్తక ప్రపంచం విస్తరిస్తుంది. ఈనెల 23న ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తకశాలలపై అట్టమీది కథ...

అక్షర నక్షత్రాలు

- వోరప్రసాద్

అందుకనుగుణంగా పుస్తకాల ప్రచురణ సంఖ్య పెరిగింది. ఆ పుస్తకాలను అమ్మడమూ పెరిగింది. అందుకోసం పుస్తకాల షాపులూ ఏర్పడటం మొదలయ్యింది. నేడు కార్పొరేట్ పుస్తకాల షాపులు ఏర్పడటం పుస్తకాల షాపులకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఆధునిక కాలంలో మరింత నవ్యతతో పుస్తకాలు రూపొంది చదువరులను ఆకట్టుకుంటున్నాయి. సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి కారణంగా పుస్తక రూపాల్లో వైవిధ్యం పెరగడమే కాకుండా నాణ్యత, ముద్రణలో వేగం కూడా పెరిగింది. అతి తక్కువ సమయంలో లక్షల కాపీలను ముద్రించే సాంకేతిక నైపుణ్యం అందుబాటులోకి వచ్చింది. గుట్టలు గుట్టలుగా ముద్రిస్తున్న ఆ పుస్తకాలను ప్రజలకు చేర్చటానికి మార్గం మాత్రం పుస్తకాల షాపులే. నేటికీ పుస్తకాల షాపులే పుస్తకాల అమ్మకాలకు కేంద్రంగా ఉంటున్నాయి. ప్రజలకు పుస్తకాలను చేరువచేసే వేదికలు పుస్తక విక్రయ కేంద్రాలు. మారిన సమాజంతో పాటు పుస్తక విక్రయ కేంద్రాలు కొత్తపోకడలతో అలరిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ రంగం విస్తరించి టీవీలు చదువరుల మీద ప్రభావం చూపిస్తున్నప్పటికీ ఆ ప్రతికూలతను ఎదుర్కొంటూ పుస్తక రంగం దూసుకుపోతోంది.

నాడు అమ్మక కేంద్రాలకన్నా గ్రంథాలయాలే మిన్న

తాళపత్రాల కాలం దాటి వస్తే జాతీయోద్యమకాలంనాటికి ముద్రణా యంత్రాలు చెప్పుకోతగ్గ స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. జాతీయోద్యమ స్ఫూర్తితో దేశభక్తులు పుస్తకాలను ముద్రించి విస్తృతంగా ప్రజలకు అందించేవారు. మనరాష్ట్రంలో రాజమండ్రి, కాకినాడ, మచిలీపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలలో స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా పలు పుస్తకాలు ముద్రించేవారు. అయితే ఆ పుస్తకాలను అమ్మడం కన్నా గ్రంథాలయాల ద్వారా ప్రజలు విరివిగా చదివేలా కృషి చేసేవారు. అందుకోసం గ్రంథాలయోద్యమాన్ని పెద్ద యెత్తున చేపట్టి పుస్తకాలు చదివించారు. మనదేశానికి స్వాతంత్ర్యం రావడంలో పుస్తకాల ప్రచురణ, పంపిణీ, గ్రంథాలయ ఉద్యమం చాలా కీలకపాత్ర వహించాయి. ఆ స్ఫూర్తి స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల తర్వాత సన్నగిల్లింది. గ్రంథాలయ వ్యవస్థ క్రమంగా బలహీనపడింది. ప్రభుత్వం పాఠశాల పుస్తకాల ప్రచురణకే పరిమితమైంది. దేశభక్తిని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే పాత్రను పలు ప్రభుత్వేతర సంస్థలు తీసుకున్నాయి. స్వాతంత్ర్యానంతరం పలు ప్రచురణ సంస్థలు ఏర్పాటయ్యాయి. మనరాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విశాలాంధ్ర ప్రచురణాలయం పుస్తక ప్రచురణ చేపట్టి చైతన్యాన్ని కలిగించే పలు పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

పుస్తకాలు షాపులు

మన రాష్ట్రంలో ప్రచురణ సంస్థలే ప్రధానంగా తమ పుస్తక విక్రయ కేంద్రాలను ప్రధాన పట్టణాలలో నెలకొల్పాయి. విశాలాంధ్ర, ప్రజాశక్తి పుస్తక ప్రచురణ సంస్థలు రాష్ట్రంలో ఎక్కువ బ్రాంచీలను కలిగిఉండి సామాజిక, సాంస్కృతిక అంశాలతో కూడిన చైతన్యాన్ని కలిగించే పుస్తకాలను విక్రయిస్తున్నాయి. ప్రగతిశీల భావజాల వ్యాప్తికి దోహదం చేస్తున్నాయి. ఎమెస్కో, హెచ్‌బిటి వంటి ప్రచురణ సంస్థలు కూడా తమ పుస్తకాలను ప్రజాశక్తి, విశాలాంధ్ర పుస్తక విక్రయ కేంద్రాల ద్వారా విక్రయిస్తాయి. సాధారణ ప్రజానీకం, దిగువ, ఎగువ మధ్యతరగతి ప్రజలకు ఈ పుస్తకాల షాపులు అందుబాటులో ఉన్నాయి. నవోదయ, దిశ, సహచర వంటి పలు పుస్తకాల షాపులు సామాజిక అంశాలతో కూడిన పుస్తకాలను ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంగా విక్రయిస్తున్నాయి. ప్రజలలో సాంఘిక చైతన్యాన్ని కలిగించడానికి ఇటువంటి పుస్తకాల షాపులు తమ పరిధిలో

దోహదం చేస్తున్నాయి. ఒకప్పుడు విజయవాడ ఏలూరు రోడ్డు పుస్తకాల కేంద్రం. జయంతి, నవభారత్, నవోదయ, స్టూడెంట్ బుక్ సెంటర్ వంటివెన్నో అక్కడనుంచి పనిచేసేవి. వీటిలో ఒక్కోదానిది ఒక్కో ప్రత్యేకత.

విద్యా విషయక పుస్తకాలు

ప్రభుత్వం పాఠశాల, కళాశాలల పుస్తకాలను ముద్రించి అందిస్తున్నప్పటికీ ఆ పుస్తకాలకు సమాంతరంగా గైడ్స్, వర్క్‌బుక్స్ తదితర రూపాలలో ప్రభుత్వేతర ప్రచురణలు కూడా భారీగా ముద్రించబడుతున్నాయి. దానితో వాటి అమ్మకాల కోసం ప్రత్యేకంగా పలు పుస్తకాల షాపులు ఏర్పాటయ్యాయి. రాష్ట్ర స్థాయిలోనే వెంకటేశ్వర బుక్ డిపో ఈ విషయంలో ప్రముఖమైంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని కోఠీలో రాజ్‌కమల్, నీల్‌కమల్ వంటి పుస్తకాల షాపులు ఇటువంటి పుస్తకాలను పెద్దస్థాయిలో విక్రయిస్తున్నాయి. ప్రభుత్వం ముద్రించే ప్రతీ పాఠ్యపుస్తకానికి సంబంధించిన గైడ్ తక్షణం ఈ షాపుల్లో అందుబాటులో ఉంటాయి. అన్ని సబ్జెక్టులకు సంబంధించి పాఠశాల స్థాయి మొదలుకొని పి.హెచ్.డి. స్థాయి వరకు అవసరమైన పుస్తకాలు ఇక్కడ విక్రయిస్తున్నారు.

ఆధ్యాత్మిక పుస్తక విక్రయాలు

మన రాష్ట్రంలో ప్రధానంగా రామకృష్ణమఠం ఈ ఆధ్యాత్మిక పుస్తకాలను ముద్రిస్తుంది. వివేకానందుడి సాహిత్యం, రామకృష్ణ పరమహంస బోధనలు ఈ సంస్థ ముద్రిస్తుంది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా పుస్తక ప్రచురణ, విక్రయం చేస్తోంది. ఇదే కోవలో పలు సంస్థలు తమతమ దృక్పథాలతో పుస్తకాలను ముద్రించి విక్రయిస్తున్నాయి. జిడ్డుకృష్ణమూర్తి ఫౌండేషన్, మెహర్‌బాబా ఆధ్యాత్మిక కేంద్రాలు, సత్యసాయి సేవాసంస్థ, వంటి సంస్థలు పెద్దయెత్తున తమ సాహిత్యాన్ని ప్రచురించి విక్రయిస్తున్నాయి. పలు ముస్లిం సంస్థలు కూడా ఇస్లామిక్ సాహిత్యాన్ని హైదరాబాద్ కేంద్రంగా ముద్రించి విక్రయిస్తున్నాయి. పలు క్రైస్తవ సంస్థలు కూడా తమ ప్రచురణలను విక్రయిస్తున్నాయి.

కార్పొరేట్ పుస్తక విక్రయాలు

నూతన అర్థిక విధానాల అమలు ప్రారంభం అయినప్పటి నుంచి దేశం పెనుమార్పులకు గురయ్యింది. పుస్తకశాలలు



...ప్రజాశక్తి ముందంజ

ప్రజాశక్తి బుక్‌హౌస్ సామాజిక, రాజకీయ అంశాలతో కూడిన పుస్తకాల విక్రయాల్లో ముందంజలో ఉంది. తన స్వంత ప్రచురణలే కాకుండా జాతీయ స్థాయి ప్రచురణ సంస్థలైన లెఫ్ట్‌వర్డ్, జుబాన్, రెయిన్ బో, కె.పి.బాగి, శ్రీ ఎస్సేస్, తూలికా, ఆకార్, స్త్రీ, ఎన్‌బిఎ, నవయాన్, బుక్స్ ఫర్ ఛేంజ్, సిపియం పబ్లికేషన్స్ వంటి సంస్థలు ప్రచురించిన ఇంగ్లీషు టైటిల్స్‌ను కూడా చెప్పుకోతగ్గ స్థాయిలో విక్రయిస్తుంది. ఇక తన స్వంత ప్రచురణలను రికార్డు స్థాయిలో విక్రయాలు జరుపుతుంది. ఈ మధ్య కాలంలో కన్నుమూసిన పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు యోధుడు జ్యోతిబసు ఆత్మకథ 'నా రాజకీయజీవితంలో కొన్ని జ్ఞాపకాలు' పుస్తకం నెల రోజుల్లో పదివేల కాపీలు అమ్ముడుపోయింది. అలాగే భగత్‌సింగ్ మీద, అంబేద్కర్ మీద వేసిన పుస్తకాలు వేలసంఖ్యలో అమ్ముడుపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదికి పైగా బ్రాంచీల ద్వారా అమ్మకం సాగించడమే కాకుండా ఎప్పటికప్పుడు పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తూ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజలకు అందజేస్తోంది ప్రజాశక్తి బుక్‌హౌస్.

పుస్తకాలతో వస్తు జాలం....

భారతీయ పుస్తక వ్యాపారం కూడా చాలా పెద్దదే. అందులోనూ ఇంగ్లీషు పుస్తకాలకు మన దేశం చాలా లాభదాయకమైన కేంద్రం. ఖరీదు చెల్లించే శక్తి, ఆసక్తి గల పాఠకుల శాతం తక్కువైనా జనాభా రీత్యా సంఖ్య ఎక్కువే. అందుకే పాశ్చాత్య ప్రచురణ సంస్థలు ఇండియాపై ప్రత్యేకంగా కన్నేస్తుంటాయి. ఢిల్లీ, ముంబాయిలతో పాటు దక్షిణాది నగరాలైన బెంగుళూరు, చెన్నైలలోనూ చాలా పెద్ద పుస్తకశాలలున్నాయి. మౌంట్‌రోడ్‌లోని హిగిన్ బాదమ్స్ దేశ వ్యాపితంగా రైల్వేస్టేషన్లలోనూ పుస్తక విక్రయ కేంద్రాలు నడుపుతూ చాలా ప్రసిద్ధి గాంచింది. మన రచయితలు, కళాకారులు చాలా మంది చెన్నైలో వుండేవారు. గనక అక్కడ పుస్తకాల కొనుగోలు గురించి చాలా కబుర్లున్నాయి. వారిలో నార్ల వెంకటేశ్వరరావు, శ్రీశ్రీ, జగ్గయ్యలతో పాటు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి వంటి వారు కొత్త పుస్తకాలు కొని చదివి నలుగురికి చెప్పడంలో దిట్టలు. విజయవాడలో పుస్తక ప్రచురణ, విక్రయం పెంపొందించిన వారిలో అత్యధికులు ప్రజాశక్తి- విశాలాంధ్ర సంస్థల పూర్వరంగం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. 60, 70 దశకాలలో నవలా సాహిత్యం బాగా చలామణిలోకి రావడంతో పుస్తక విక్రయాలు తొలిసారి వాణిజ్య రూపం తీసుకున్నాయి. క్రమేణా సాహిత్యేతర పుస్తకాలు లేదా జర్నలిస్టు తరహా పుస్తకాల వాటా పెరుగుతూ వచ్చింది. అదే విధంగా తెలుగు అమ్మకాలకు సమానంగా ఇంగ్లీషు పుస్తకాల పాఠకులు కూడా పెరిగారు. వారి కొనుగోలు అభిరుచులకు తగినట్టు వినూత్నమైన, విశాలమైన పుస్తకశాలలు కావలసి వచ్చాయి. వాల్డేన్, ల్యాండ్ మార్క్ వంటివి అలా పెంపొందినవే. వీటికి సకుటుంబంగా వెళ్లి సకల సామగ్రితో తిరిగి రావచ్చు. ఉదాహరణకు వాల్డేన్ 6000 చదరపు అడుగులలో 80 వేలకు పైగా అమ్మకపు సామగ్రిని కలిగి వుంటుంది. వచ్చిన కొత్త పుస్తకాలను వెనువెంటనే అందుబాటులో వుంచడం, అధునాతన తరహాలో డిస్‌ప్లే చేయడం వీటి ప్రత్యేకత. సంప్రదాయక బుక్‌షాపులు ఈ విషయంలో నేర్చుకోవలసింది చాలా వుంటుంది. అదే సమయంలో వాటి ఆర్థిక స్తోమత కూడా ఆలోచించవలసిన అంశం. ఆర్థిక మాంద్యం వచ్చినపుడు ఈ భారీ పుస్తక షాపుల్లో కొన్ని మూతపడటం, అనేకం దెబ్బ తినడం జరిగిందంటేనే వాటి ఖాతాదార్లు ఎవరో అర్థమవుతుంది. విమానాశ్రయాల్లో అధునాతనమైన పుస్తకశాలలతో పాటు బస్టాండులలోనూ నిరంతరంగా పుస్తక ప్రదర్శన జరుగుతుంటుంది. ఇక్కడా పుస్తకాల చదువరుల స్థాయిలోనూ, తీరులోనూ చాలా తేడాను గమనించగలుగుతాము. వాటికి అతీతంగా పుస్తకాల పట్ల ఆసక్తి కనపర్చడమే ఆనందదాయకమైన విషయం.



కూడా ఆ మార్పులకు లోనయ్యాయి. అందులో భాగంగా దేశంలోని ప్రధాన నగరాలలో షాపింగ్ మాల్స్ ఏర్పాటయ్యాయి. ప్రతీ షాపింగ్ మాల్ అన్ని వస్తువులనూ ఒకేచోట అమ్మడం ప్రారంభమైంది. షాపింగ్ మాల్స్‌లో పుస్తకాల విభాగాన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పుస్తకాలను విక్రయిస్తున్నారు. ఈ కార్పొరేట్ షాపింగ్ మాల్స్‌లో ఎక్కువగా ఇంగ్లీషు పుస్తకాలనే విక్రయానికి ఉంచుతున్నారు. అవి కూడా ఫ్యాషన్ డిజైనింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఫిలాసఫీ, ఆటోబయోగ్రఫీ వంటి రకాలు ఎక్కువగా విక్రయిస్తున్నారు. తదనంతరం వచ్చిన మార్పులో భాగంగా ప్రస్తుతం ప్రతీ నగరంలో కార్పొరేట్ కంపెనీలు తమ పుస్తకాల షాపులను మాల్స్ తరహాలో పెద్దయెత్తున ఏర్పాటుచేయడం ప్రారంభించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి షాపులు డజను వరకూ ఉన్నాయి. వాల్డెన్, ఒడిస్సీ, ల్యాండ్‌మార్క్, అక్షర, క్రాస్‌రోడ్, బుక్‌మార్క్, బుక్‌పాయింట్ వంటి షాపులు లక్షలాది పుస్తకాలతో కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. ఈ తరం వారిని ఆకర్షించే పద్ధతిలో ఈ పుస్తకాల షాపులు ఏర్పాటవుతున్నాయి. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు కల్పించడంతో ఈ రంగంలో కూడా ఆ ప్రభావం కనపడ్తుంది. షాపులను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. పుస్తకాలను రంగాలవారీగా, కావలసిన పుస్తకాలను సందర్శకులు సులువుగా తీసుకోవడానికి వీలైన పద్ధతిలో అమరుస్తారు. అంశాల వారీగా పుస్తకాలను అమర్చడానికి విశాలమైన స్థలాన్ని కేటాయిస్తున్నారు. మాల్స్‌లో ఉండే రీతిలో తినుబండారాల కౌంటర్‌లను ఏర్పాటుచేస్తున్నారు. పిల్లలు ఆటలాడుకోడానికి కొంత ప్రదేశాన్ని కేటాయించి ఆటవస్తువులను ఉంచుతున్నారు. సందర్శకులు గంటల తరబడి పుస్తకాలను పరిశీలించుకోవడానికి వీలుగా ఏసీల ద్వారా చల్లని వాతావరణం ఉండేలా చూస్తున్నారు. చదువుకునే అవకాశం కూడా వుంటుంది. భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన కొన్ని బుక్‌షాపులు ఆర్థిక మాంద్యం వల్ల మూతపడిన సందర్భాలు వున్నాయి. అయితే అందుకు కారణం పుస్తకాలు కాదు.

గ్రామాలలో కనపడని పుస్తక విక్రయాలు

ప్రతీ గ్రామంలో కిళ్ళీకొట్లే చాలాచోట్ల పుస్తకాల షాపులుగా ఉంటాయి. వాటిల్లో దినపత్రికలతో పాటు సినిమా పత్రికలు, వారపత్రికలు అమ్ముతుంటారు. నేటికీ గ్రామాల్లో ఈ పద్ధతి కొనసాగుతోంది. అక్కడ వివిధ సామాజిక అంశాలపై అవగాహన

పుస్తక ప్రదర్శనలు

ఢిల్లీలో ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రపంచ పుస్తక ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ ప్రచురణ సంస్థలు తమ పుస్తకాలను విక్రయిస్తాయి. కలకత్తా, ముంబాయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలలో కూడా భారీ స్థాయిలో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. నగర ప్రజల్లో పుస్తకాల పట్ల ఈ పుస్తక ప్రదర్శన ఆసక్తిని నింపుతుంది.

ఈ తరం రచయిత చేతన్ భగత్

ఫైవ్ పాయింట్ సమ్‌వన్ (ఐఐటీ అత్తెసరుగాళ్ళు పేరుతో ఇటీవల శాంతాసుందరి ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు.), ఒన్ నైట్ ఎట్ ద కాల్ సెంటర్ (దీన్ని కూడా అదే పేరుతో శాంతాసుందరి అనువదించారు), త్రీ మిస్టేక్స్ ఆఫ్ మై లైఫ్, టు మ్యారేజెస్. ఈ నాలుగు పుస్తకాలే చేతన్ భగత్ ఇప్పటి వరకు రాసింది. కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలో మూడు పుస్తకాలు కలిపి 30 లక్షల కాపీలు అమ్ముడు పోయాయి. ఇటీవల రాసిన టు మ్యారేజెస్ పుస్తకం కేవలం మొదటి మూడు నెలల్లో 10 లక్షల కాపీలు అమ్ముడుపోయాయి. పుస్తకాల మార్కెట్‌లో చేతన్ భగత్ తాజా సంచలనంగా మారాడు. ఇటీవల తన మొదటి పుస్తకం 'ఫైవ్‌పాయింట్ సమ్‌వన్' నవలలోని ప్రధాన భాగాన్ని ఉపయోగించుకుని 'త్రీ ఈడియట్స్' సినిమా తీశారు. అది రచయితకు నిర్మాతకు మధ్య కొంత వివాదానికి కూడా దారితీసింది. అసలు చేతన్ భగత్‌కు ఇంత ప్రాచుర్యం రావడానికి కారణాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ముఖ్యంగా భారతదేశంలో మధ్యతరగతి వర్గంలోని ఈ తరం కాన్వెంట్ చదువుల నేపథ్యం వల్ల ఇంగ్లీషు పుస్తకాలు చదవటం, సరళమైన ఇంగ్లీషు భాషను ఉపయోగించడం ప్రధాన కారణాలుగా ఉన్నాయి.



బాలసాహిత్యందే పైచేయి



పుస్తకాల షాపుల్లో బాలసాహిత్యం విరివిగా అమ్ముడుపోతోంది. పోటీ చదువుల విధానం వల్ల పిల్లల్లో సృజనాత్మకత కొరవడుతోందని తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల పిల్లలను పుస్తకాలు చదవమని ప్రోత్సహించే తల్లితండ్రుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. స్వయంగా పుస్తక ప్రదర్శనలకు తీసుకువెళ్ళి పిల్లలకు పుస్తకాలను కొంటున్నారు. ఈ తరం తల్లితండ్రులు వారి పిల్లలకు చిన్నప్పటి నుండి బొమ్మలతో ఉన్న పుస్తకాలను కొని వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.

హ్యారీపోటర్ సంచలనం

ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించిన పుస్తకం హ్యారీపోటర్. ఆ పుస్తకం అమ్మకాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ఆ పుస్తక భాగాలు విడుదలైన ప్రతీ సందర్భంలో కూడా పుస్తకాల షాపుల ముందు క్యూలో నిలబడి గంటల్లో కొనేశారు. అమ్మకాల చరిత్రలో ఆ పుస్తకం రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా చిన్నారుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచినట్లుగా కూడా సర్వేల్లో తేలింది. పుస్తకాలు చదవటం తగ్గిపోయిందనుకునే సమయంలో హ్యారీపోటర్ సంఘటన పుస్తకాభిమానులకు ఆనందాన్ని పంచింది.



కలిగించే పుస్తకాలు ఉండవు. గ్రామాల్లో పుస్తకాలు కొని చదివే పరిస్థితి ఉండదు. గ్రంథాలయాలలోనే పుస్తకాలు చదువుకుంటారు. విశాలాంధ్ర, ప్రజాశక్తి వంటి సంస్థలు వివిధ సందర్భాలలో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే తప్ప వారికి పుస్తకాలు కొనుక్కోవడానికి అవకాశం ఉండదు. సంచారశాలలు నడిపించడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో వారికి కొంతమేరకు పుస్తకాలు అందుతున్నాయి. ఇదేగాక బస్‌స్టాండ్లలో కూడా దైనందిన జీవిత సంబంధితమైన పుస్తకాలు లభిస్తున్నాయి. పెద్దనగరాలు, పట్టణాల బస్‌స్టాండ్లలో శాశ్వత పుస్తకప్రదర్శనలు సాగుతుంటాయి.

స్కీమ్‌లు

కొన్ని పుస్తకాల షాపులు పాఠకులకు కొన్ని పథకాలను కూడా ప్రకటించాయి. పుస్తకాలను కొనుగోలు చేయనక్కర్లేకుండా ఇంటికి తీసుకెళ్ళి చదివిచ్చేసే పద్ధతులను కూడా అవలంబిస్తున్నారు. కొంత డిపాజిట్ మొత్తాన్ని కట్టించుకుని ఇంటికి రెండు మూడు పుస్తకాలను చదవటానికి ఇస్తున్నారు. వాటిని జాగ్రత్తగా మళ్ళీ తిరిగి ఇచ్చేయాలి. అంటే పుస్తకాల షాపులే గ్రంథాలయాలుగా కూడా మారాయన్నమాట. అన్ని పుస్తకాలూ కొనుగోలు చేయలేరు గనుక పాఠకులకు ఈ సౌకర్యం ఏర్పాటు చేసినట్లుగా అనిపిస్తుంది.

సవాళ్ళు... సమస్యలు

పుస్తకాలు చదవే వారి సంఖ్య తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తమవుతున్నా వాస్తవ పరిస్థితి మాత్రం అలా లేదు. ఎలక్ట్రానిక్ రంగం బాగా చొచ్చుకొచ్చిన తర్వాత పుస్తకాలు చదివే వాళ్ళ సంఖ్య తగ్గిందనేది వాస్తవమే. కానీ అదే సందర్భంలో మన భారతదేశంలో అక్షరాస్యతా శాతం పెరిగి చదువరుల సంఖ్య ఆ మేరకు భర్తీ అవుతుంది. దాంతో ఆ లోపం కనిపించటం లేదు. గతంతో పోలిస్తే పుస్తకాలు కొనుక్కునే వారి సంఖ్య భారీగా పెరిగింది. ముద్రణా పేపరు ధరలు పెరగటం, ముద్రణ ఖర్చులు పెరగటం తదితర కారణాలతో పుస్తకాల ధరలు భారంగానే ఉంటున్నాయి. ఇంగ్లీషు పుస్తకాలతో పోల్చినప్పుడు తెలుగు పుస్తకాల ధరలు చాలా తక్కువని చెప్పాలి.

★

అమ్మో! ఎన్ని పుస్తకాలో!



ప్రతీ సంవత్సరం మనదేశంలో 80 వేల కొత్త పుస్తకాల ప్రచురణ జరుగుతుంది. వాటిలో హిందీ 25 వేలు, ఇంగ్లీషు 20 వేలు మిగతావి ప్రాంతీయ భాషలకు చెందినవి. ఈ పుస్తకాలు లక్షల్లో అమ్ముడుపోతున్నాయి. భారతదేశంలో రమారమి 10 వేల కోట్ల రూపాయల పుస్తకాల వ్యాపారం జరుగుతుందని అంచనా.

విదేశీ పుస్తకశాలల వింతలు

తక్కిన అనేక విషయాల్లో లాగే పుస్తకశాలల విషయంలోనూ భారత దేశానికి అమెరికా, బ్రిటన్ తదితర పశ్చిమ దేశాలకూ చాలా తేడాలున్నాయి. అక్కడ బుక్‌షాపులు చాలా పెద్దవిగానూ, వైవిధ్య భరితంగానూ వుంటాయి. వూహించలేనంత పెద్దవిగానూ వుండటం కద్దు. పుస్తకాల ధరల విషయంలోనూ బేరసారాలు చాలా ఎక్కువ. అసలు బెస్ట్ బార్గయిన్ బుక్స్ అనేది పెద్ద గొలుసు కట్టు సంస్థ. పుస్తకం కొనడమే గాక కావలసినంతసేపు చదువుకునేందుకు కూడా వీలుగా ఏర్పాట్లు చేస్తారు. ఆ సమయంలో టీలు, కాఫీలు, డ్రింకులు తీసుకునే అవకాశం కలిగిస్తారు. ఇందులోనే ఒక సమస్య కూడా వచ్చింది. తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకెళ్ళి అక్కడ కూచోబెట్టి తాము హాయిగా వెళ్ళి పేకాడుకుని తాపీగా ఎప్పుడో వస్తున్నారట. మేము మీకు బేబీ సిట్టర్స్‌లా కనిపిస్తున్నామా అంటూ స్టాల్సు వారు కోప్పడవలసి వచ్చింది. పుస్తకాల ప్రచురణ సమయాన్ని బట్టి వాటి ధరలు, ప్రదర్శన కూడా వేగంగా మారిపోతుంటాయి. వెంటనే అమ్మలేకపోతే వదిలించుకోవడానికే ప్రాధాన్యత తప్ప వూరికే అట్టిపెట్టుకోవడం జరగదు. సెకండ్ హ్యాండ్ పుస్తకాల అమ్మకం కూడా మనలాగా ఫుట్‌పాత్‌లకో, తక్కువరకం స్టాల్సుకో పరిమితం చేయకుండా చాలా అట్టహాసంగానే చేస్తారు. ఇంకో విషయం ఏమంటే విదేశాలలో వంటల పుస్తకాలకు, శృంగార గ్రంథాలకు, మనస్తత్వం ఇలా వివిధ విభాగాలకు ప్రత్యేకించిన షాపులుంటాయి. లండన్‌లోనైతే 'మర్డర్ 1' అంటూ నేర గ్రంథశాల ఒకటి నెలకొల్పారు. స్ట్రాండ్ బుక్‌స్టోర్సు అయితే 18 మైళ్ల పొడుగునా పుస్తకాలే అంటూ ప్రచారం చేసుకుంటుంది. అమెరికాలో పుస్తక విక్రయం బాగా అభివృద్ధి చెందిందని అందరికీ తెలుసు. చికాగోలో ప్రత్యేకంగా అబ్రహాం లింకన్‌కు సంబంధించిన సాహిత్యంతో అతి పెద్ద పుస్తకాల షాపు 1938 నుంచి నడుస్తున్నది.

అయితే అక్కడా పుస్తకాల షాపులకు సమస్యలు లేకపోలేదు. ఆర్థిక మాంద్యం దెబ్బకు బ్రిటన్‌లో ఏటా రెండు పెద్ద పుస్తక షాపులు మూతపడుతున్నాయిట. అదే దేశంలో క్రైస్తవ మత సాహిత్యం అమ్మే గ్రేట్ చారిటబుల్ ట్రస్టు షాపుల్లో పనిచేసే కార్మికులను హానికరమైన ఒప్పందంపై సంతకం చేయాలని ఒత్తిడి తేవడంతో ఎదురు తిరిగారు. వారిలో 32 మందిని తొలగిస్తే కోర్టు ఉత్తర్వుతో మళ్లీ చేర్చుకోవలసి వచ్చింది. సూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ మార్కెటింగు తమను దెబ్బ తీస్తున్నట్టు స్కాట్లండు పుస్తక విక్రేతలు ఆక్రోశిస్తున్నారు. ఈ విషయంలో అమెజాన్ డాట్‌కామ్‌పై ఫిర్యాదులు ఎక్కువగా వున్నాయి. నెదర్లాండ్స్‌లో ఏటా వారం రోజులు పుస్తక సంరంభం నిర్వహిస్తారు. మామూలుగానే ఎక్కువగా వుండే విక్రయాలు ఆ వారం మరీ తారాస్థాయికి చేరతాయి. జూసీ జుర్గుమన్ అనే ప్రముఖ రచయిత 2010లో ఈ వారోత్సవాల సందర్భంగా ఏ పుస్తకం కొన్నవారికైనా తన పుస్తకం ఒకటి వుచితంగా ఇచ్చేందుకు గాను పదిలక్షల ప్రతులు ముద్రించి పెట్టాడు. చైనాలోనూ చైనా పుస్తకాలతో పాటు ఇంగ్లీషు పుస్తకాల గిరాకీ పెరుగుతున్నదట. ఒకప్పుడు సోవియట్ యూనియన్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రచురణకర్తగా, పుస్తక సరఫరా దారుగా వుండేది. సోషలిజంతో పాటే ఆ పుస్తక వైభవమూ కనుమరుగైంది. కాని యూరప్, అమెరికాలలో మాత్రం మార్క్సిస్టు సాహిత్యం ప్రచురించి విక్రయించేందుకు చాలా విస్తృత స్థాయిలోనే వ్యవస్థలు పనిచేస్తున్నాయి. బ్రిటన్‌లో పుస్తకాల అమ్మకాలపై సర్వే జరపగా తెలిసిన విషయాలు ఆసక్తికరంగా వున్నాయి. 2005-2009 మధ్య ఈ అమ్మకాలు మొత్తమ్మీద 4 శాతం తగ్గాయట. కొనుగోలు జరిగే వాటిలోనూ మూడింట రెండు వంతులు తగ్గింపు ధరలపై కొంటున్నారట. అయితే ఆశాకిరణం ఏమంటే పిల్లల పుస్తకాల అమ్మకాలు మాత్రం ఈ కాలంలో 26 శాతం పెరిగాయట!



కథ

పడిలేచిన కెరటం

- కె.అరుణ

తలుపు గుమ్మానికి ఆనుకుని కూర్చున్న వసుధ ఎదురుగా విరబూసిన ముద్దబంతినే తదేకంగా చూస్తోంది. ఆకట్టుకునే దాని సొగసుగానీ, చుట్టూ పరుచుకున్న పచ్చదనంగానీ, ఎదురుగా ఇంద్రధనస్సులా ముద్దొస్తున్న రంగవల్లికలు గానీ వసుధ మనసుకు పట్టడంలేదు. ఆలోచనలు చుట్టుముట్టగా తనలోకి తాను తొంగి చూసుకుంటోంది. అనుకోని మలుపులు తిరిగి, తెగిన గాలిపటంలా సాగిన తన జీవిత పయనాన్ని, చేరుకున్న గమ్యాన్ని తరచి చూసుకుంటోంది. తాను చేసింది సరైనదేనా అని పదే పదే ప్రశ్నించుకుంటోంది. అలా ఆమె మనసు గతంలోకి పరుగులు తీసింది.

***

"ఏమిటే బావను చేసుకుంటానంటావ్. ఓ పక్కన మేనరికాలు వద్దని డాక్టర్లు చెపుతుంటే. అయినా మనకేమన్నా డబ్బులకు కొదువా? బంగారంలాంటి సంబంధాన్ని తీసుకొచ్చి పెళ్లిచేస్తాంగా?" ఆశ్చర్యపోతూనే ప్రశ్నించాడు వసుధ తండ్రి పరంధామయ్య.

"లేదు నాన్నా! నువ్వేన్నయినా చెప్పు. నాకు బావంటే ఇష్టం. బావకు నేనంటే ఇష్టం. పెళ్లంటూ చేస్తే బావనిచ్చి చేయండి. లేదంటే నాకు పెళ్లే వద్దు" చెప్పదలచుకున్నది చెప్పి వసుధ విసురుగా లోపలికి వెళ్లిపోయింది.

ఎంత బతిమిలాడినా, వివరించినా పట్టిన పంతం విడవలేదు వసుధ. మేనల్లుడికి ఆస్తయితే వుంది కానీ చదువులోనూ, గుణంలోనూ ఎందుకూ పనికిరాడు. చూస్తూ చూస్తూ అలాంటివాణ్ణి కూతురికిచ్చి పెళ్లి చేయాలంటే ఆయన మనసు అంగీకరించడంలేదు. కానీ కూతురు భీష్మించుక్కూర్చుంది. ఇక తిట్టి లాభంలేదనుకుని పెళ్లికి సమ్మతించారు.

మేనల్లుడైనా ఇవ్వాల్సిన కట్నానికి, లాంఛనాలకు లోటు రానియ్యలేదు వసుధ తల్లిదండ్రులు. పెళ్లయ్యీ అవ్వగానే పట్నంలో కాపురం పెట్టారు వసుధ, చక్రవర్తి. కొత్తలో కాపురం మూడు ముద్దులు, ఆరు మురిపాలుగా సాగింది. కొత్తగా వ్యాపారం పెట్టినా అందులో బాగానే నిలదొక్కుకున్నాడు చక్రవర్తి. ఇక తమకొచ్చిన లోటేమీ లేదనుకుంది వసుధ. కోరుకున్న భర్త, కలతలులేని కాపురం తనకంటే అదృష్టవంతురాలు లోకంలో లేరనుకుంది వసుధ లోలోపలే మురిసిపోతూ.

కానీ మెల్లగా చక్రవర్తి ఇంటికి రావడం ఆలస్యమైంది. వచ్చినా తాగిరావడం మొదలైంది. ప్రశ్నిస్తే చేయి చేసుకోవడం బదులైంది. చక్రవర్తికి వివాహేతర సంబంధాలు వున్నాయని తెలిసిన వసుధ నిరుత్తురాలైంది. ఇక తన జీవితం వ్యర్థమనుకుంది. కానీ పైకి ఉబికి ఎత్తుగా పెరుగుతున్న కడుపును చూసుకుని ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమించుకుంది.

ఒక్కగానొక్క కూతురిగా అతి గారాబంగా పెరిగిన వసుధ ఈ శూన్యాన్ని భరించలేకపోయింది. ముద్దులు మూటగట్టే కొడుకు అల్లరిసైతం ఆమెను ఆ శూన్యంనుండి బయట పడేయలేకపోయింది. చక్రవర్తి చూపుల్లో, మాటల్లో నిర్లక్ష్యం ఎక్కువైంది. ముక్తసరి మాటలు తప్ప వారిమధ్య బాంధవ్యమంటూ ఏమీ మిగల్లేదు. ప్రతిరోజూ చక్రవర్తికోసం అర్ధరాత్రి వరకూ చంటిబిడ్డతో బితుకుబితుకుమంటూ ఎదురుచూడడం అలవాటైపోయింది వసుధకు. భర్తకు, వసుధకు మధ్య దూరం అగాధంలా పెరిగిపోయింది. ఒంటరితనం ఆమెకు పెనుభూతంలా మారింది. ప్రేమ, ఆప్యాయతలకోసం వసుధ వాన చినుకుకోసం ఎదురుచూసే బీడుబారిన నేలలా మారింది.

***

అప్పుడు పరిచయమయ్యాడు కార్తీక్. ఎదురింట్లో అద్దెకొచ్చిన చలాకీ కుర్రాడు. బాబుతో ఆడుకుంటూ... సరదాగా కబుర్లుచెప్తూ... నవ్వుతూ నవ్విస్తూ... చొరవగా ఆ ఇంట్లోకి జొరబడ్డ కార్తీక్ అనతికాలంలోనే వసుధ మదిలోకీ అడుగుపెట్టేశాడు. ఒక చిన్న మాటకోసం, పలకరింపుకోసం చకోరంలా ఎదురుచూస్తున్న వసుధ అతని మాటలకు మైమరచిపోయేది. తన దిగులునంతా మరచిపోయేది. కార్తీక్ ఎప్పుడొస్తాడా అని తనకు తెలియకుండానే ఎదురుచూసేది. తనకు పెళ్లయ్యిందని గానీ, తనకో కొడుకున్నాడని గానీ, పరాయి పురుషునికోసం ఎదురుచూడడం తప్పనిగానీ వసుధకు తోచలేదు.

కార్తీక్ కనపడగానే వసుధ కళ్లల్లో మెరుపు, మాట్లాడుతుంటే బుగ్గల్లో ఎరుపు అన్నీ గమనిస్తూనే వున్నాడు కార్తీక్. ఏదో చిన్న ఉద్యోగం చేసుకుంటూ బ్యాచిలర్ జీవితాన్ని గడుపుతున్న కార్తీక్‌కు వసుధ పరిచయం బాగుంది. ఇటు వసుధకు వసంతం తిరిగి తనచెంత చేరినట్లుంది. రోజులు గడిచేకొద్దీ వారిద్దరి మధ్యా చనువు పెరిగింది. చిన్న చిన్న బహుమతులు, చాటుమాటుగా సినిమాలు గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్నాయి. వసుధ, కార్తీక్‌ల పరిచయం కొన్నాళ్లకే శారీరక సంబంధానికి దారితీసింది. "నీకెలాంటి లోటూ చేయను. మనం పెళ్లి చేసుకుందాం. నన్ను నమ్ము"... పలుకుతున్న కార్తీక్ గుండెలపై వసుధ ధైర్యంగా తలవాల్చింది.

ఇంత జరుగుతున్నా ఇవేవీ చక్రవర్తి చెవికి సోకలేదు. భార్యలో కనిపిస్తున్న మార్పులేవీ అతనికి పట్టలేదు. నిజానికతనికి భార్యపై అంత ఆసక్తీ లేదు.

***

పొద్దున్నే లేచి పొయ్యిమీద పాలు పెడుతున్న వసుధకు కళ్లు తిరిగాయి. వెంటనే కడుపులో తిప్పినట్టై భళుక్కున వాంతి చేసుకుంది. వారంరోజులనుండి తన మనసులో సుడిరేగుతున్న అనుమానం నిజమని తేలింది. ఒక్కసారి ప్రపంచం ఆగిపోతే బాగుండనుకుంది. తన కాళ్ల కింద నేల తొలగిపోతుందా... లేదే... ఇప్పుడేం చేయాలి. తనకేమీ పాలుబోవడంలేదు. ఎవరికి చెప్పాలి... ఏమని చెప్పాలి... ఎవరితో తన మానసిక క్షోభను పంచుకోవాలి... ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరైపోయింది వసుధ.

భర్త ఎప్పుడు షాపుకెళ్లిపోతాడా అని ఎదురుచూసింది. చక్రవర్తి వెళ్లిపోయాక గుండెలనిండా ఊపిరి తీసుకుంది. పదేపదే గుమ్మంవైపు చూసింది. ఎక్కడా కార్తీక్ కనిపించలేదు.

ఏమైపోయాడు వున్నట్లుండి కనిపించడేం. నన్ను మోసంచేసి వెళ్లిపోయాడా? కార్తీక్ అందరిలాంటివాడేనా?! తన పరిస్థితిని అతని సుఖానికి వాడుకున్నాడా? ఛ... ఎంత పొరపాటు జరిగిపోయింది. అయ్యో! తనిలా మోసపోయిందేంటీ? ఇప్పుడేమిటీ చేయడం.... కళ్లల్లో ఉబుకుతున్న కన్నీటిని అదిమిపెడుతూ వాకిట్లోకి చూసిన వసుధ కళ్లు అంతలోనే కాంతిని సంతరించుకున్నాయి.

"వచ్చావా, ఇంతసేపూ ఏమైపోయావ్? నీకోసం ఎంతసేపట్నించి ఎదురుచూస్తున్నానో తెల్సా?" ఆత్రుతగా అడుగుతున్న వసుధవైపు ప్రశ్నార్థకంగా చూశాడు కార్తీక్. కళ్లు నేలకాన్చి విషయం చెప్పింది వసుధ. ఒక్క క్షణం అర్థంకానట్లు చూసినా వెంటనే వసుధను రెండుచేతులతో కమ్ముకున్నాడు కార్తీక్. "వావ్... నిజంగానా?! నాకెంత సంతోషంగా వుందో తెల్సా?! ఇంక మనం ఆలస్యం చేయొద్దు. వెంటనే పెళ్లి చేసేసుకుందాం"... చెప్పుకుపోతున్న కార్తీక్‌వంక ఆనందంగా చూస్తూ తృప్తిగా నిట్టూర్చింది వసుధ.

"వెంటనే వెళ్లి అమ్మానాన్నను తీసుకొచ్చేస్తా. నువ్వు సిద్ధంగా వుండు" అంటూ కనుమరుగైన కార్తీక్ నెలైనా అతాపతా లేడు. ఈలోగా విషయం చక్రవర్తికి తెలిసింది. ఆగ్రహంతో ఉగ్రనరసింహ రూపమెత్తిన చక్రవర్తి వసుధను ఛీకొట్టాడు. క్షణం ఆలస్యం చేయకుండా వసుధ తల్లిదండ్రులకు, తన తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు.

★ ★ ★

వచ్చీరావడంతోనే, "ఏం పోయేకాలమొచ్చిందే, నువ్వేగా ఏరికోరి బావను పెళ్లి చేసుకున్నావ్. ఇంతలోనే ఏం రోగమొచ్చింది. బంగారంలాంటి కాపురం చేతులారా కాలదోసుకుంటానికి అసలింత ధైర్యమెలా వచ్చింది" శోకాలు పెడుతున్న తల్లివంక నిర్లిప్తంగా చూసింది వసుధ. చక్రవర్తి చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడని చెప్పినప్పుడు, "మగాడన్నాక సవాలక్ష అలవాట్లుంటాయి. అన్నింటినీ లెక్కలేసుకుంటూ కూర్చుంటే ఇక అయినట్లే. మేమంతా సుఖంగా బతుకుతున్నామనుకుంటున్నావా? మాకూ చెప్పుకుంటే తరగనన్ని సమస్యలున్నాయి. అయినా లోకంలో ఎంతమంది సర్దుకుపోవడంలేదూ?! మాట్లాడకుండా భరించడం అలవాటుచేసుకో. లేదంటే కంటినిండా ఏడ్చుకో. అంతేగానీ మా పరువు నట్టేట్లో ముంచకు" అంటూ సుద్దులు చెప్పిన తల్లి నేడు తననెందుకిలా తిడుతోంది. జరిగినదాంట్లో అందరూ తననే తప్పు పడుతున్నారెందుకు. భర్త తప్పుచేస్తే పల్లెత్తుమాట అనని వీళ్లంతా ఈరోజు నన్నెందుకు నిలదీస్తున్నారు... వసుధ మనసులో సుడి తిరుగుతున్న భావాలను ఎవరూ పట్టించుకోలేదు.

పెద్దవాళ్లంతా కూర్చుని మాట్లాడుకున్నారు. అప్పటికే సిగ్గుతో చితికిపోయిన పరంధామయ్య వసుధను పుట్టింటికి తీసుకుపోతానన్నాడు. "ఇప్పటికైనా ఆ పాపాన్ని కడిగేసుకుంటే వసుధతో కాపురం చేయడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు" అంటున్న భర్తవైపు వసుధ ఏహ్యంగా చూస్తే పరంధామయ్య దేవుడిని చూసినట్లు చూశాడు. "ఇంతమంచి అవకాశం నా మేనల్లుడు కనుక ఇస్తున్నాడు. మరేమీ ఆలోచించకు" అన్న పరంధామయ్యతో, "నేనీ బిడ్డకు జన్మనిస్తాను. ఇది పాపం కాదు" అంటూ తల్లిదండ్రుల వెనుక అడుగులు వేసింది.

"అబార్షన్ చేయించే వ్యవధి దాటిపోయింది. ఇక డెలివరీ చేయడమే" డాక్టరు చెప్పిన మాటలువిని గుడ్లల్లో నీరు కక్కుకున్నారు వసుధ తల్లిదండ్రులు. వసుధ ముఖంలో ఎలాంటి మార్పులూ కనిపించడంలేదు. అసలేం ఆలోచిస్తుందో కూడా తెలీడంలేదు. "చెయ్యాల్సిందంతా చేసి బెల్లంకొట్టిన రాయిలా ఎలా కూర్చుందో" సణుక్కుంటున్న తల్లి మాటలను అసలే వినిపించుకోవడంలేదు.

"నువ్విలా శోకదేవతలా నట్టింట్లో కూర్చో. అక్కడ ఆ వెధవ పెళ్లి చేసుకుంటున్నాడంట" అంటూ కాళ్లు కడుక్కుంటున్న తండ్రి మాటలకు ఉలిక్కిపడింది వసుధ. ఎవరో తరుముకు వస్తున్నట్లు బయటికి అడుగులేయసాగింది. "ఆగక్కడ. ఎక్కడికే బయల్దేరావ్. పోయిన పరువు చాలుగానీ, లోపలకు తగలడు" ఎన్నడూ పల్లెత్తు మాటనని తండ్రి గద్దింపులకు వెనక్కుతగ్గింది. కానీ లోలోపలే ఉడికిపోసాగింది. ఇంతమందిని ఎదిరించి నేను బిడ్డను కంటుంటే కార్తీక్ పెళ్లి చేసుకోవడమేంటి. అతన్ని కాలర్ పట్టుకుని అడిగెయ్యాలి. నీకేం అన్యాయం చేశానని నాతో ఆడుకున్నావని నిలదీయాలి... ఉద్రేకంతో ఊగిపోయింది. తల్లి, తండ్రి నిద్రపోవడం గమనించి చేతికందిన డబ్బులందుకుని కార్తీక్ పెళ్లి చేసుకుంటున్న కళ్యాణమండపంలోకి అడుగుపెట్టింది.

స్నేహితులతో సరదాగా కబుర్లు చెప్తున్న కార్తీక్ వసుధను చూడగానే తుళ్లిపడ్డాడు. మెల్లగా జారుకుని విషయం తండ్రి చెవిలో వేశాడు. క్షణంలో వసుధను చుట్టుముట్టారు అక్కడున్నవాళ్లంతా. వచ్చింది ఆడదనికానీ, ఆమె కడుపుతో వుందనిగానీ అక్కడెవరికీ పట్టలేదు. నోటికొచ్చినట్లు తిట్టి, చేతికందినచోట కొట్టి ఒక్కపాటున ఈడ్చి అవతల పారేశారు. వొళ్లంతా గాయాలతో... ఓడుతున్న నెత్తురుతో... అవమానంతో, ఆవేదనతో... అలసిన వసుధ కళ్లుతిరిగి పడిపోయింది.

స్పృహలోకొచ్చేసరికి బాజా భజంత్రీల మధ్య పెళ్లికూతురి మెడలో తాళి కడుతున్న కార్తీక్ మసగ్గా కనిపించాడు వసుధకు. లేని ఓపిక తెచ్చుకుని మెల్లగా తిరుగు ప్రయాణమైంది.

★ ★ ★

వాకిట్లో అడుగుపెడుతుండగానే "ఆగక్కడ..." ఉరుములా వినపడిన తండ్రి గొంతులో కాఠిన్యానికి వణికిపోయింది వసుధ.

"ఏం చేద్దామని ఊరేగుతూ వెళ్లావే. చేసిన పనికి సిగ్గుపడాల్సింది పోయి తగుదునమ్మా అంటూ పెళ్లి ఆపడానికి పోయావా. మమ్మల్నీ వూళ్లో తిరగమంటావా లేక ఉరేసుకొమ్మంటావా" ఆవేశంతో ఊగిపోయాడు పరంధామయ్య.

"అయినా నిన్నని ఏం లాభం. పెంపకం అలా తగలడితే"... కొంగునడ్డం పెట్టుకుని ఏడుస్తున్న భార్యని తిడుతూ బయటికెళ్లిపోయాడు.

రెండు మూడురోజులు ఇంట్లో మౌనం రాజ్యమేలింది. కడుపుకింత తినడం, మౌనంగా ఓ మూల కూర్చోవడంతో వసుధకు పిచ్చెక్కిపోయింది. "చూడూ... జరిగిందేదో జరిగింది. గుమ్మం దాటకుండా ఆ పాపం పండేదాకా అలా మూలన కూర్చో. లేదంటే నా చావు కళ్లచూస్తావు" అంటూ పొలంవైపు సాగిపోయాడు పరంధామయ్య.

రోజులు గడిచాయి. వసుధ పండంటి బిడ్డను ప్రసవించింది. కానీ ఎవరి కళ్లల్లోనూ సంతోషంలేదు. కొత్తగా లోకంలోకి అడుగుపెట్టిన ఆ జీవిని ఎవరూ సాదరంగా ఆహ్వానించలేదు. ఎవరెలా వున్నా కాలం తనపాటికి తాను సాగిపోయింది.

ఆ ఇంట్లో వసుధకు, వసుధ పిల్లలకు తిండికీ, బట్టకీ లోటులేదు. కానీ మాట్లాడే దిక్కులేదు. చంటిబిడ్డను ఆప్యాయంగా హత్తుకునే ఒడిలేదు. ప్రేమగా మురిసిపోయేవాళ్లే లేరు. బంధుమిత్రులు, ఇరుగుపొరుగు పైకి నవ్వుతూ మాట్లాడుతున్నా తనను వెక్కిరిస్తున్నట్లే అనిపిస్తోంది. వీళ్లందరికీ నిజం తెలిసిపోయిందా... నా గురించి వీళ్లంతా మనసులో ఏమనుకుంటున్నారో...

జీవితంలో ఏం కోల్పోయిందో ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది వసుధకు.

భర్త తప్పుచేశాడు. నిజమే. కానీ ఏ తప్పు చూసైతే భర్తను ఏవగించుకుందో ఆ తప్పే తనూ చేసింది. పరాయి స్త్రీలతో తిరుగుతున్నాడని కోపం పెంచుకుంది. అతనికి మానసికంగా దూరమైంది. మరి తను చేసిందేంటీ? భర్త మురికిపని చేస్తున్నాడని తానూ అదే మురికి కుంటలో దిగబడిపోయిందే. చివరకు తన బతుకు కుక్కలు చించిన విస్తరిలా తగలడింది. ఇందుకు కారణం స్వయానా తాను కాదూ?!... ఆలోచించుకుంటున్న కొద్దీ వసుధలో కన్నీరు యేరులై ప్రవహించింది. ఇలా ఎన్నాళ్లని విలువలేని బతుకు బతకాలి. ఎన్నాళ్లిలా తల్లిదండ్రుల పంచన బతకాలి. వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడాలి. జీవచ్ఛవంలా తాను, తన పిల్లలు ఇలా బతుకు వెళ్లమార్చాల్సిందేనా?!

ఆలోచించుకునే కొద్దీ వసుధకు భర్త గుర్తొచ్చాడు. ఇప్పుడెళ్తే భర్త తనను క్షమిస్తాడా, ఆదరిస్తాడా? భర్త దగ్గర తప్ప తనకు మరో గత్యంతరం లేదా?

తాను పెద్ద చదువులు చదువుకునుండకపోవచ్చు. కానీ తనకున్నదాన్తో ఏదో ఒక బతుకుతెరువును చూసుకోలేదా? తన పిల్లలను చదివించుకోలేదా? చెదిరిపోయిన జీవితాన్ని తిరిగి కూడగట్టుకోలేదా?

వెంటనే తల్లిదండ్రులకు తన నిర్ణయం చెప్పింది వసుధ. "ఇద్దరు పిల్లలతో నీకెందుకొచ్చిన గొడవ. ఇంకా ఏం చూసుకుని నీకా తలపొగరు. కడుపుకింత తిని వుండక" విసుక్కుంటున్న తల్లిదండ్రుల మాట వినిపించుకోలేదు.

ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకుంది. బయట "చీరలపై వర్కు, పెయింటింగ్ చేయబడును" అన్న బోర్డును వేలాడదీసింది.

ఇది జరిగి ఆర్నెల్లయింది. ఇప్పుడు తనకే కాదు, తనకింద మరో ఇద్దరు అమ్మాయిలను చేర్చుకుంది. క్షణం తీరిక లేకుండా పనిలో పడిపోయింది. కుట్లు, అల్లికల్లో పడి ఇతర ఆలోచనలు దరికి చేరడంలేదు. పిల్లలిద్దరూ స్కూలుకెళ్తున్నారు. వచ్చిన ఆదాయం ఇల్లు గడవడానికి సరిపోతుంది. చెదిరిపోయిన జీవితాన్ని తిరిగి తీర్చిదిద్దుకున్నందుకు తల్లిదండ్రులుసైతం హర్షిస్తున్నారని ఇరుగుపొరుగుద్వారా తెలిసి సంతోషపడింది. ఇప్పుడు ఆమె ఆలోచనల్లో చక్రవర్తి, కార్తీక్ పేర్లే లేవు. ఏ చీరకు ఏ దారంతో పువ్వులు కుట్టాలి. ఏ రంగు పెయింట్ ఏ చీరకు నప్పుతుంది... ఇవే ఆలోచనలు.

"వసుధా... ఏమాలోచిస్తున్నావ్..." అంటూ వచ్చిన స్నేహితురాలి మాటలతో ఉలిక్కిపడింది వసుధ.

"ఈవిడ మా పక్కింటావిడ. నా వర్కు చీర చూసి కుట్టించుకుంటే నీతోనే కుట్టించుకోవాలని గొడవ పెడుతుంటే తీసుకొచ్చా"... అనగానే "రండి రండి... కూర్చోండి" అంటూ లేచింది వసుధ. ఆమె కళ్లల్లో జీవితాన్ని గెలిచిన ఆనందం. ఆమె నడకలో కానొచ్చే ఆత్మవిశ్వాసం... తొందరపడి తప్పటడుగువేసినా తిరిగి తనంతట తానే లేచి నడవగలుగుతున్నానన్న ధైర్యం...

★

క్రైమ్ కథ

పిడిబాకు

తలుపులు విరిగేలా తడుతున్న చప్పుడు. మరోపక్క పెరటివైపు కుక్కల అరుపులతో నిద్రాభంగమై లేచాడు కిషోర్. పక్కనే నిద్రపోతున్న భార్యాపిల్లలు అయోమయంగా చూస్తూ కనిపించారు. కిషోర్‌కు ఏమిజరుగుతుందో అర్థం కాలేదు. యాంత్రికంగానే లేచి తలుపులు తీశాడు. పోలీసులు బిలబిలమని ఇంట్లోకి దూరారు. కిషోర్‌ను ఎగాదిగా చూశారు. ఈలోపు కుక్కల్ని తీసుకుని వచ్చారు. అవి పెరట్లోకి వెళ్లి పూలమొక్కల పక్కనే ఉన్న నెత్తురుతో తడిసిన పిడిబాకును చూపాయి.

పోలీసులు పెరడంతా నిశితంగా పరిశీలించారు.

ఇరవై అడుగుల మేరకు ఎనిమిదడుగుల ఎత్తు ప్రహరీ ఉంది. అక్కడ సిగరెట్టు పీకలున్నాయి. ఖాళీ మద్యం సీసా పడుంది. పోలీసులు కిషోరును ఈడ్చుకు వచ్చినట్టు స్పాట్‌కు తెచ్చి "ఏమిటిదంతా ఖూనీచేసి ఏమీ జరగనట్టు గుర్రెట్టి నిద్రపోతావా?" అని కోపంగా ముందుకు తోశారు.

"ఏమిటి మీరంటున్నది! ఖూనీ నేను చేయడమా?" కిషోర్ తడారిన గొంతుతో ఎదురుప్రశ్న వేశాడు.

"మరి నేనే చంపి నీమీద పెడుతున్నానా?"

"అయ్యో ఖూనీ కేసు నామీద పెట్టేయకండి. రాత్రి నేను ఫ్యామిలీతో పెళ్లికి వెళ్లివచ్చాను. వచ్చేసరికి రాత్రి రెండయింది. అలా నిద్రపోయాను. అందుకే మీరు తలుపులు తడుతున్నా కళ్లు విప్పలేకపోయాను"

"రేయ్ బద్మాష్! ఖూనీ ఎందుకు చేశావురా అంటే పెళ్లి అంటున్నావు, నిద్ర అంటున్నావు. వేషాలు వేస్తున్నావా? పదా స్టేషన్‌కి. అక్కడ చిలకలా చెబుతావు" గెంటుకుంటూ తీసుకుపోయారు.

లోకల్ ఛానల్‌లో స్క్రోలింగ్ వస్తోంది. జికెరోడ్డులో రాత్రి పన్నెండు గంటలకు వడ్డీవ్యాపారి మోటార్‌బైక్ మీద వస్తుంటే ఆపి కత్తితో పొడిచి హంతకుడు పారిపోయాడు. ఎవరో అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హంతకుడికోసం వేటాడి కిషోర్ అనే డాక్యుమెంట్ రైటర్‌ని పట్టుకున్నారు. కిషోర్ తన నేరం ఒప్పుకున్నాడని లోకల్‌న్యూస్ స్క్రోలింగ్ వస్తోంది. టీవీపై కళ్లు నిలిపిన మున్నా సన్నగా నవ్వాడు. పక్కనే ఉన్న చిల్లర నేరగాళ్లతో "ఇదిరా పోలీసుల నిర్వాకం. చంపింది నేను. ఎవడో కౌన్ కిస్కాగాడిని పట్టుకుని నాలుగు తన్ని ఒప్పించేశారు. పాపం వాడెవడో దెబ్బలకు తాళలేక ఒప్పేసుకున్నాడు" అని పకపకమని నవ్వాడు. చిల్లర నేరగాళ్లు ముగ్గురు సంతోష పడిపోయారు. "గురూ కిరాయికి చేసిన హత్యకు అడ్వాన్స్ పుచ్చుకున్నాం. ఇప్పుడు మిగిలిన ఎమౌంట్ పుచ్చుకోవాలి. మమ్మల్ని వెళ్లమంటున్నావు. నీ మీద పోలీసు కన్నేలేదు. నీవు నేరుగా మాతో వచ్చేయ్. డబ్బు తెచ్చుకుందాం. లేకుంటే వాడు ఆ రియల్ ఎస్టేట్ పండా వాయిదాలు వేస్తాడు. నిన్ను చూస్తేనే వాడికి దడ. నిన్ను చూడగానే చేతిలో పెట్టేస్తాడు. మనం వెంటనే ముంబయ్ పారిపోదాం. అక్కడ కొన్నాళ్లు ఉన్నాక ఏదైనా పనిపడితే మళ్లీ వద్దాం. కనుక నీవు ఇలా అండర్‌గ్రౌండ్‌లో ఉండనక్కర్లేదు. ఖూనీకేసు నీ మీద లేనట్టే" అని చెప్పాడొకడు.

"నిజమేరా పండాకు డబ్బుపిచ్చి. రూపాయికి ఏమైనా చేస్తాడు. వడ్డీవ్యాపారికి ఇవ్వాల్సింది ఎగ్గొట్టేందుకు వాడిని చంపించేశాడు. వాడో ముర్ఖాల్. ముందు వాడెక్కడున్నాడో కనుక్కోండి. నా గురించి అడిగితే ఖూనీ చేశాక ఎటో పారిపోయి ఫోన్ చేసి నిన్ను కలవమన్నాడని మాత్రమే చెప్పండి. అలా అయితే వాడింట్లోనే ఉంటాడని వారి సెల్‌లోంచి ఫోన్ చేయించాడు. అవతల స్విచాఫ్‌లో ఉంది.

"చెప్పానుగా ఆ మాణిక్ పండాగాడు వెరీ డేంజర్. ఫోన్ స్విచాఫ్ చేశాడు. వాడు ఏదోరోజు నా చేతిలో చస్తాడు. సరే వాడు ఇంట్లోనే ఉంటాడు. పదండి వెళ్లి తేల్చుకుందాం" మున్నా పాతింట్లో ఒక గదిలోంచి ఇవతలికి వచ్చాడు. కొద్దిసేపట్లో జీపు వచ్చింది. అందులో నలుగురు ఎక్కికూర్చున్నారు.

మున్నా చేతులు చూసుకున్నాడు. రక్తపు మరకలున్నాయి. వీధి కుళాయిలో నీళ్లువస్తుంటే జీపు ఆపించి దిగి చేతులు కడుక్కున్నాడు మున్నా. షర్టుమీద కూడా రక్తపు మరకలుంటే నీటితో వాటిని కడిగేసుకుని జీపు ఎక్కాడు. కుళాయి దగ్గర ఆడాళ్లు బిక్క ముఖాలతో చూశారు. జీపు నాలుగు వీధులు దాటుకుని పండా ఇంటి ఆవరణలో ఆగింది. ఎప్పుడూ కళకళలాడే ఆ ఇల్లు నిర్మానుష్యంగా ఉంది. మున్నా, అతని మనుషులు లోపలికి వెళ్లారు. అంతే గుండెలు గతుక్కుమన్నాయి. అక్కడ పోలీసులున్నారు. మున్నాను, వెనుక ఉన్న ముగ్గురు చిల్లరగాళ్లను పట్టేసుకుని నేలమీద పడతోసి చేతులు వెనక్కి మెలిపెట్టి సంకెళ్లు బిగించేశారు.

మున్నా అనుమానంగా పండావైపు చూశాడు. ఇన్‌స్పెక్టర్ స్వరూప్ మున్నాను లాఠీతో తట్టి "పండా నాకేదో ఉప్పందించాడనుకుంటున్నావా? నేను వేసిన వలలో నేరుగా వచ్చి చిక్కావు. చనిపోయిన వడ్డీవ్యాపారి సెల్‌లో ఈ పండాతో పలుమార్లు మాట్లాడినట్టుంది. దానిపై ఆ వ్యాపారి భార్యను రాత్రే అడిగాం. పదిలక్షలు అప్పుగా తీసుకుని ముప్పతిప్పలు పెడుతున్నాడని, రియల్‌ఎస్టేట్టులో చాలా లాస్ అయ్యాను కనుక ఇప్పట్లో చెల్లించలేనని చెప్పి వడ్డీ కూడా ఇవ్వడం మానేశాడని, దీనిపై లాయర్‌నోటీసు ఇచ్చామని ఆమె చెప్పింది. వెంటనే పండాను వాచ్ చేశాం. అందుకే లోకల్ కేబుల్‌లో హంతకుడుగా కిషోర్ ఒప్పుకున్నట్టుగా స్క్రోలింగ్ నడిపాం. దాంతో నీవు పోలీసులు వెర్రివెంగళాయిలనుకుని నేరుగా పండా దగ్గరికే వచ్చావు. తేలిగ్గా మాకు చిక్కావు" చెప్పి సన్నగా నవ్వాడు.

పండా తల దించుకున్నాడు. చేయించిన మర్డర్‌ను ఒప్పుకోక తప్పలేదు. హత్య జరిగినప్పుడు రోడ్డుమీద ఎవరూ లేరు. అప్పుడే సెకెండ్‌షో విడిచి పెట్టడంతో కత్తిపోటుకు గురైన వడ్డీవ్యాపారి అరుపులకు జనాలు మున్నాను తరిమారు. అతడు పారిపోయాడు. ఎలాగోలా తప్పించుకున్నామని సంబరపడ్డాడు. కానీ పీకకు చుట్టుకుందని మున్నా అనుకోలేదు.

"మున్నా నిన్ను జనాలు తరిమినప్పుడు ఎలా తప్పించుకున్నావు?" స్వరూప్ ప్రశ్నించాడు.

"జనాలకు చిక్కితే నా చేతిలో ఉన్న కత్తితో మరి కొందరిని పొడవాలనుకున్నాను. అప్పుడు భయపడి వెనక్కిపోతే నేను తప్పించుకుందామనుకున్నాను. అయితే ఒకింటి వెనుకవైపుకు వెళ్లి గోడలపైకి ఎగబాకి లోపలకు గంతేశాను. అక్కడ కాసేపు సేదతీరాను. జేబులోంచి బ్రాందీ తీసి తాగి నాలుగు సిగరెట్లు ఊదాక రోడ్డమీద ఎలాంటి చప్పుడూ లేనందువల్ల గోడ దూకి రోడ్డు ఎక్కాను. కొంతదూరం వెళ్లాక రక్తసిక్తమైన పిడిబాకును ఆ గోడల వెనుక వదిలేశానని గుర్తుకువచ్చింది. కానీ వెనక్కి వెళ్లడం శుద్ధ దండుగని పారిపోయాను"

"ఆ పిడిబాకే నిన్ను పట్టిచ్చింది. పోలీస్ డాగ్సు వాసన పసిగట్టాయి. స్పాట్‌లోకి మమ్మల్ని తీసుకుపోయాయి. ఆ ఇంటి యజమానివైపు కనీసం కుక్కలు చూడనేలేదు. అతడు నిర్దోషి అని మాకు తెలుసు. టీవీ స్క్రోలింగ్ వరకు వాడుకున్నాం. కలుగులో ఉన్నవారిని వెలికి రప్పించాం. ఆ ఇంట్లో నీవు దాక్కోకుంటే నిన్ను పట్టుకోవడానికి మరికొన్నాళ్లయ్యేది" చెప్పి వారిని వ్యాన్ ఎక్కించేశాడు ఇన్‌స్పెక్టర్ స్వరూప్.

- యర్నాగుల సుధాకరరావు

కెవిన్

చేటు తెచ్చిన పాము పెంపకం

పనిపాటా లేకపోయినా, డబ్బుండి ఎలా ఖర్చు చేయాలో తోచకపోయినా కొంతమందికి వింత, విచిత్రమైన ఆలోచనలు వస్తుంటాయి. విద్యార్థులకు కొంతమందికి అప్పుడే వేసవి సెలవులు ఆరంభమయ్యాయి. అంటే వారంతా నూతన ప్రయోగాలకు దిగుతారు, ఇల్లు పీకి పందిరేస్తారు. అందుకే వారిని ఖాళీగా ఉంచకుండా తల్లిదండ్రులు వేసవి శిబిరాలకు తోలేస్తున్నారు. జర్మనీలో కెవిన్ ఓ అనే ఓ కుర్రోడికి పెంపుడు జంతువులంటే సరదా. వెరైటీగా ఏదైనా చేద్దామనుకున్నాడు. ఇంకేం ప్రమాదకరమైన, విషపూరితమైన తాచుపామును కొనుగోలు చేసి ఇంటికి తెచ్చుకున్నాడు.

దానికి గాలి వచ్చే విధంగా ఖాళీ ఉంచి ఒక పెట్టెలో పెట్టాడు. రోజూ దాన్ని ఒకసారి చూసుకొని మురిసిపోతున్న కెవిన్‌కు ఒక రోజు పాము కనిపించలేదు. గాలికోసం ఉంచిన ఖాళీ నుంచి ఆ పాము కాస్తా బయటికి పోయింది. దాంతో వెంటనే పాములు పట్టేవారికి ఫిర్యాదు చేశాడు. దొంగలు పడిన ఆరునెలలకు మన కుక్కలు మొరుగుతాయన్నది సామెత. కానీ జర్మనీలో పాములు పట్టేవారు వెంటనే సరకు, సరంజామాతో వచ్చారు. ముందు పామునుంచిన ఇంటికి ఎన్ని కంతలు ఉన్నాయో చూశారు. వాటిని వెతికితే పాము జాడ కనిపించలేదు. దాంతో గోడలు, కప్పు, నేలంతా తవ్విపోశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ వారు వచ్చి పాము ఎటుపోతుందో తెలుసుకొనేందుకు చిన్న సందును కూడా వదలకుండా చూసేందుకు మినీ కెమెరాలేర్పాటు చేశారు. ఇతర డిపార్ట్‌మెంట్ వారు ఎక్కడ ఖాళీ కనిపిస్తే దానికి బలమైన టేపులను అంటించి పామును అష్టదిగ్బంధనం కావించేందుకు చేయాల్సిందంతా చేశారు. ఇలా వారం రోజుల పాటు అనేక మంది సిబ్బంది పడిగాపులు కాశారు. అయినా పాము జాడ కనిపించలేదు. సోదా ఖర్చు 40వేల యూరోల బిల్లు (మన రూపాయల్లో మూడున్నర లక్షలు) చేతిలో పెట్టి రెండు నెలలపాటు ఆ ఇంటిని పూర్తిగా మూసివేయాలని అగ్నిమాపక నిరోధక శాఖ వారు సలహా యిచ్చారు. అప్పటికి అది ఆకలికి మాడి చచ్చి ఊరుకుంటుందని సలహా చెప్పారు. పాపం కెవిన్ కుటుంబ సభ్యులకు పాముతో ఆట తీట అంతటితో తీరలేదు.

ఇంటిని పూర్తిగా కూలగొట్టి తిరిగి నిర్మించాలని మున్సిపాలిటీ బిల్డింగ్ సెక్షన్ వారు నోటీసు ఇచ్చారు. ఇంటి ఓనరు 'నా ఇల్లు నాకు పూర్వపు రూపంలోనే కట్టించి ఇవ్వాలి' అని పోరు ప్రారంభించాడు. ఫైర్ డిపార్ట్‌మెంట్ బిల్లు సరే మా బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని నోటీసులిచ్చారు. ఇంత రచ్చ జరిగాక అసలు విషపూరితమైన జీవులను కలిగి ఉండటం చట్టప్రకారం నేరమంటూ అందుకు నీ మీద భారీ జరిమానాతో సహా ఇతరంగా ఎందుకు చర్యలు తీసుకోకూడదంటూ ప్రభుత్వం కెవిన్‌కు నోటీసు జారీ చేసింది. 'అయ్యా ఇంతకూ పాము దొరుకుతుందంటారా?' అన్న ప్రశ్నకు అగ్నిమాపకశాఖ వారు తాపీగా సమాధానమిస్తూ 'పామా! పిచ్చి వాడా! వందేళ్లు వెతికినా దొరకదు, ఇంతకంటే మేం చేయగలిగిందేమీ లేదు' అనేశారు.

ఏం కోర్టులు ! ఏం విచారణలు !! ఏం తీర్పులు !!!

వంద మంది దోషులు తప్పించుకోవచ్చు గాని ఒక నిర్దోషికి అన్యాయం జరగకూడదన్నది అందరికీ తెలిసిన లోకోక్తి. ఇది న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులను విమర్శించటం, న్యాయస్థానాన్ని ధిక్కరించటం కిందికి వస్తుంది. అందువలన దోషులు తప్పించుకున్నా మనం మాట్లాడకూడదు. విచారణ దీర్ఘకాలం కొనసాగించవచ్చు, ఆ విచారణ ముగిసిన తరువాత తీర్పు ఇవ్వకుండా ఎంతకాలమైనా గడపవచ్చు. ఎంతకాలం అంటే నిర్దిష్ట కాలపరిమితి లేదు. వెంటనే ఎందుకు ఇవ్వలేదని ఎవరికీ అడిగే హక్కు లేదట. మన దేశంలో ఒక రాష్ట్రంలోని న్యాయమూర్తి అలా తీర్పు ఇవ్వకున్నా ఇబ్బంది ఉండేది కాదు. తీర్పు ఇచ్చి చిక్కులు తెచ్చారు.

ఈ సందర్భంగా ప్రఖ్యాత ఆంగ్ల రచయిత మార్క్‌ట్వేన్ 'ప్రిన్స్ అండ్ ద పాపర్' అనే నవలను గుర్తుకు తెచ్చుకోక తప్పదు. అది తెలుగులో 'రాజు–పేద' సినిమాగా కూడా వచ్చింది. అదే పేరుతో అనువాదం అయింది. ఆ నవలలో నాటి బ్రిటీష్ రాజరిక సంప్రదాయాల డొల్లతనాన్ని చీల్చి చెండాడుతుంది. రాజకుమారుడి స్థానంలో ఉన్న పేద కుర్రవాడిని సిబ్బంది గుర్తు పట్టలేరు. అక్కడి రాజరిక సంప్రదాయాలు, అలవాట్లు చూసి ఆ పేద కుర్రాడు బెంబేలెత్తుతాడు. విందారగిస్తున్న సమయంలో అతనికి ముక్కు దురద పెడుతుంది. అప్పటికే గందరగోళపడిపోతున్న ఆ అర్భకుడు గోక్కుంటే ఏ తంటా వస్తుందో అని సేవకులతో తనకు ముక్కు దురద పెడుతోందని చెబుతాడు. ఆ వార్త యావత్ రాజభవన సిబ్బందిని సంక్షోభంలో పడేస్తుంది. ఏం చెయ్యాలో తెలీదు. ఎందుకంటే రాజులకు ముక్కు దురదపెడితే ఏం చెయ్యాలో వారి మర్యాద, మన్ననల్లో ఎక్కడా పేర్కొనలేదు. దేన్నయినా ఆపుకోవచ్చుగాని దురద నిరోధం మహాకష్టం కదా! ఏదైతే అది అయింది లెమ్మని ఆ కుర్రవాడు చేత్తో ముక్కును బరబరా గోక్కొంటాడు. దాంతో బ్రిటీష్ రాజరిక మర్యాద భవనం ఒక్కసారిగా కూలిపోయినట్లుగా సిబ్బంది బాధపడితే ఆ కుర్రవాడు దురద తీరినందుకు మహదానంద పడతాడు.

మన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు వల్ల ఆ నవలలో రాజరిక సిబ్బందికి వచ్చిన సమస్యే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పుడు ఎదురైంది. ఏం చెయ్యాలా అని అధికారులు తలలు బద్దలు కొట్టుకుంటున్నారట. తీర్పును అమలు చెయ్యటం కుదరదంటే న్యాయమూర్తికి ఆగ్రహం వస్తుందాయె! ఇంతకూ విషయం ఏమంటే ఒక ఐపిఎస్ అధికారి అవినీతికి పాల్పడుతున్నాడని విజిలెన్స్ విభాగంలో ఉన్న మరో ఐపిఎస్ అధికారి విచారణ జరిపాడు. దాన్ని మొదటి అధికారి కోర్టులో సవాలు చేశాడు. కోర్టు ఇచ్చిన తీర్పులో తప్పుడు ఆరోపణలతో విచారణ జరిపిన అధికారికి మందలింపుగా ఒక రూపాయి జరిమానా విధించారు సదరు న్యాయమూర్తి. అయితే ఆ అధికారి ఉద్యోగవిరమణ చేశాడు. ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారం ఉద్యోగి అయితే వేతనం నుంచి ఎంతైనా కోతపెట్టేందుకు అవకాశం ఉందిగాని పెన్షనర్ నుంచి అలా చేయటానికి లేదట. అదే చెబితే అయితే మొత్తం కేసు వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆ కేసును తిరిగి విచారిస్తానని న్యాయమూర్తి చెప్పారట.

-సత్య

విజ్ఞాన వీచిక

ధరిత్రీ కష్టాలు

మనకు చిన్నప్పుడు చదివిన కాలాలు, ఋతువులు ఇంకా జ్ఞాపకం వుండొచ్చు. కానీ ఋతువులన్నీ అప్పుడు చదువుకున్న క్రమంలోనే వస్తున్నాయా అంటే చెప్పలేము. వానలు కొండెక్కి రైతన్నల ప్రాణాలతో ఆడుకుంటున్నాయి. ఎండలు మంటలై ఆడుకుంటున్నాయి. చలికాలం వుండుండి వుక్కగా మారుతుంది. వేసవిలో ఉరుములు, పిడుగుల వర్షం పడుతుంది. ఇక శిశిరం హేమంతం వంటి ఋతువులు కవులకు మాత్రమే గుర్తుండే పదార్థాలైపోయాయి. ఈ విశ్వం మొత్తంలో భూగ్రహం మాత్రమే జీవులకు అనువైనదని, ఆసరా ఇస్తుందని, అందుకు కారణం భూమిపైనున్న వాతావరణమే అనీ శాస్త్రం చెప్పింది. అటువంటి అద్భుత వాతావరణంలోనే సూక్ష్మజీవి నుండి మానవాది జీవులు అప్రతిహతంగా అవిర్భవించాయి, పరిణమించాయి, విస్తరించాయి, వర్థిల్లాయి. ఆ ఆనందం ఎక్కువకాలం వుండలేదు. మానవ మేధకు తానున్న వాతావరణం గురించి ఓ మోస్తరు అవగాహన కలిగి అర్థం అయ్యే లోపల విపత్తు విశ్వరూపం దాల్చడం ఆరంభించింది.

ఇప్పుడు ఏం చేసి ఇంకొంత కాలం మానవ మనుగడ కొనసాగించవచ్చో అనే దిశలో చర్చలు ఊపందుకున్నాయి. ఏటా ఎక్కడో అక్కడ ప్రపంచ దేశాధినేతలు కూడి ఎన్నో నిర్ణయాలు వెల్లడించి రావడం మామూలైపోయింది. యథాప్రకారం ఒకరిపై ఒకరు నెపాలు వేసుకుని, కోపాలు తెచ్చుకుని, అలిగి వస్తున్నారు. కానీ చేయవలసిన కార్యం నెరవేర్చే దిశగా ఎటువంటి ఆశాజనక అడుగులూ పడడం లేదు. కొన్నేళ్ళ క్రితం రియోలోను, కొన్ని నెలల క్రితం కోపెన్‌హాగన్‌లోనూ జరిగింది. ఏదో భూమిని వుద్ధరించేద్దామని ముచ్చటగా పెట్టుకున్న 'ధరిత్రీ దినోత్సవం' ఏటేటా వస్తూనే వుంది. పోయినేడాది కంటే ఎటువంటి మంచీ జరగకపోవడం చూసి వెళ్తూనే వుంది.

పర్యావరణాన్ని గౌరవించడం మాని ఏనాడైతే మనిషి దాని ధ్వంస రచనకు పూనుకున్నాడో ఆనాటి నుండే మానవుని మనుగడ ప్రమాదంలో పడింది. విధ్వంసం చేసేటప్పుడు తెలిసో తెలియకో చేసినా, దాని పర్యవసానాలు మాత్రం ప్రస్ఫుటంగా ప్రకటితమౌతూనే వున్నాయి. మనం కూర్చున్న కొమ్మనే నరుకుతున్నామన్న విషయం అర్థం అయ్యాక ఏదైనా చెయ్యాలని, స్వయం కృతాపరాధం సర్వ సృష్టికి ప్రమాద హేతువన్న వాస్తవాన్ని అందరికీ తెలియ చెప్పాలని ధరిత్రీ దినోత్సవం రూపుదిద్దుకుంది. కాకపోతే, ఆ తేదీని గుర్తుపెట్టుకుని కొంతమంది, కొన్ని చోట్ల, కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడిగా పాప ప్రక్షాళన ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ రోజురోజుకీ పర్యావరణ సమస్య జటిలమౌతూనే వుంది. భూమి కుములుతూనే వుంది.

భూగోళమంతటా వాతావరణం పెనువేగంగా మార్పు చెందుతున్నది. అందుకు కారణం దానికంటే శరవేగంగా పెరుగుతున్న మానవ జనాభా, తత్ఫలితంగా పెరుగుతున్న అవసరాలు, కాలుష్యం. విపరీతంగా వేడెక్కిన భూ వాతావరణం వల్ల ఒక పక్క ధ్రువ ప్రాంతాలలో మంచు కరిగిపోతుంటే, మరొక పక్క మహానదులు ఎండి పోతున్నాయి. అమెరికాలో మొన్న శీతాకాలం అనూహ్యంగా మంచు కురిస్తే, అట్లాంటిక్ తీర ప్రాంతాలు వరుస తుఫానుల బారిన పడుతున్నాయి. మనకూ, మునుపు లేనంత వేడి వేసవి అప్పుడే వచ్చేసింది. ఎన్నో సౌకర్యాలు రూపొందించుకుని ప్రతికూల పరిస్థితులలోనూ కృత్రిమ సుఖం పొందగలిగే మనమే అల్లాడి పోతుంటే, కేవలం ప్రకృతినే అమ్మగా నమ్ముకుని వుండే అసంఖ్యాక జీవ జాతులకు తాము చేయని తప్పుకు తప్పనిసరిగా పడే ఈ శిక్ష సమంజసమేనా?

హరిత గృహ వాయువులు, గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ పొర, కార్బన్ ఫుట్‌ప్రింట్, వుద్గారాలు, ప్రోటోకాల్‌లు, ఒప్పందాలు, పరిమితులు అంటూ పడికట్టు పదాలు వల్లించి కాలం వెళ్లబుచ్చడం సాధారణమైపోయింది. జీవ మనుగడపై మానవ తప్పిద ప్రభావం ఏ రీతిగా, ఏ మేరకు వుంటుందో ఏనాడో రియో డిక్లరేషన్ వివరించింది. పైగా అందుకు నివారణ చర్యలను కూడా సూచించింది. జనాభా ఒత్తిడి, పారిశ్రామీకరణ, నగరీకరణ, కాలుష్యం వంటి అభివృద్ధి ఫలితాలు పంచ భూతాల మీద దుష్ప్రభావం కనబడని వాతావరణంలో సమతుల్యతను కకావికలం చేస్తున్నాయని అందరికీ తెలుసు. మన ప్రతీ అడుగు మన అంతానికే అన్న విషయం గుర్తెరిగి వ్యవహరించకపోతే మనకు పోవు కాలం మరింత త్వరగా వచ్చే ప్రమాదముంది. మన తోటి (వాస్తవానికి వాటితోనే మనం) జీవ జాతులను, అపార సహజ వనరులను పరిరక్షించుకోవడం తప్పనిసరి. కాలుష్య కారక పరిశ్రమలను, ఇతర చర్యలను వెంటనే అడ్డుకోవాలి. శిలాజ ఇంధనాలు అనంతం కాదు అని తెలుసుకుని, వాటి వాడకాన్ని ఆపాలి. విష రసాయన క్రిమి సంహారాలు, విష తుల్యమైన ప్లాస్టిక్ బ్యాగుల వాడకం తక్షణమే ఆపేయాలి. ప్రపంచంలో కొన్ని దేశాలు ఇప్పటికీ మామూలు విద్యుత్ బల్బులను తగ్గించి కాలుష్య రహితమైన ఫ్లోరోసెంట్ కాంపాక్ట్ బల్బులను వాడుతున్నాయి.

విచిత్రమేమిటంటే అభివృద్ధి చెందిన పెద్ద, ధనిక దేశాల పాత్ర కాలుష్య వ్యాప్తిలోనూ పెద్దదే. యావత్ ప్రపంచ భవితవ్యాన్ని ప్రమాదపుటంచులకు నెట్టి వేసిన పెద్ద దేశాలు పెద్ద మనసుతో తమ హానికర కార్యక్రమాలకు కళ్లెం వేసుకోవాలి. బాధ్యతను, తప్పును ఇతరుల మీదికి తోసి తప్పించుకో చూస్తే వారికి జరిగే మంచి ఏమీ లేదు. ప్రమాదం తీవ్రమైనప్పుడు అందరితోపాటే అవీ మునిగిపోవాలి. మరో ఏటి ధరిత్రీ దినోత్సవం నాడు నిజంగా వుత్సవం చేసుకునేంత మంచి జరగాలని ఆశ.

- డా॥ విజయ్



ముదురు — కూల్ కావాలంటే...

అబ్బ... ఈ ఎండకు స్విమ్ సూట్‌లు, కూల్ డ్రింకులు ఏవీ పనిచేయడంలా. కూల్ కావాలంటే ఏం చేయాలిమరీ...

విశ్వ ప్రేమను చాటిన 'నందనవనం'

నందనవనం(నవల)
రచన :
రావులపల్లి సునీత
పేజీలు : 246,
వెల : 75/-,
ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని షాపులు.



వృత్తి, డెత్ సెంటెన్స్, నందనవనం... జీవన సంధ్య.... నవలలు రాసిన సునీత రావులపల్లికి పర్యటనలంటే ఎనలేని ఇష్టం. ఆ సందర్భంగా మనుషుల్ని చదవడం... పరిశీలించడం... మనస్తత్వాలు అర్థం చేసుకొని రచనలు చేయడం రచయిత్రి అభిలాష. నేటి ఆధునిక టెక్నాలజీ, డిష్ యాంటిన్నా (సామ్రాజ్యవాద) సంస్కృతిలో ఉత్తమోత్తమ విలువలున్న నవలలు రావడం... చాలా అరుదైన విషయం... నవరసాలతో నిండిన రచనే కాకుండా అష్టాదశవర్ణనలతో నవల ఉండాలన్నారు పండితులు. నవల్లో ఈ క్రింది అంశాలుండాలి (ట)?

1. నగరం, 2. సముద్రం, 3. శైలం, 4. రుతువు, 5. చంద్రోదయం, 6. సూర్యోదయం, 7. ఉద్యానం, 8. జలక్రీడ, 9. మధుపానం, 10. రథోత్సవం, 11. విప్రలంబం, 12. వివాహం, 13. కుమారోదయం, 14. మంత్రం, 15. ధ్యూతం, 16. ప్రయాణం, 17. యుద్ధం, 18. నాయకాభ్యుదయం మొదలైనవి. ఇవి ప్రామాణికం కాకున్నా సందేశం వుండి తీరాలి. 'అపార కావ్య సంసారే కవి రేవ ప్రజాపత్తి' అంటాడు ఆనంద వర్ధనుడు. హద్దులేని కావ్య ప్రపంచంలో కవి బ్రహ్మలాంటివాడు. సందేహంలేదు. ఈ నవల విషయానికొస్తే ఫ్రెంచి దేశస్థుడూ, ప్యారిస్ నగరవాసి, ఇంజనీర్ అయిన యువకుడికీ, అభ్యుదయ భావాలతో విశాల విశ్వంలోకి ఆశగా చూసే తెలుగింటి అమ్మాయికీ మధ్య అల్లుకుపోయిన జీవిత కథే ఈ నవల. ఈ నవలలో 'నందన' పాత్రను చాలా గొప్పగా రచయిత్రి మలిచారు. ఆమె స్నేహితురాలు శ్యామల పాత్రను నడిపిన తీరు బాగోలేదు. ఆమె భర్తపై తిరగబడి మంచి ఉద్యోగంలో చేరి ఆదర్శవంతమైన జీవితం గడిపేలా తీర్చిదిద్దితే బాగుండేది. వరకట్నం వేధింపు చావుగా చూపకుండా తిరగబడే ధోరణిగా ఆ పాత్రను రూపొందిస్తే మంచి మెసేజ్ అందివుండేది. జెన్నిఫర్ ప్రేమను తిరస్కరిస్తూ 'నందన'ను ప్రేమించి ఆమె తండ్రి భాస్కరరావు, తల్లి రామసీతగార్ల అభిమానం చూరగొని భారతీయ యువతిని పెళ్లాడిన ఫారినర్‌గా జూలియస్ పాత్రను చక్కగా నడిపారు రచయిత్రి. హెలెన్ - రాబర్ట్‌ల ప్రణయం పాశ్చాత్య సంస్కృతికి అద్దం పట్టేలా రాశారు. విడాకుల సంస్కృతిపై ధ్వజమెత్తి రాబర్ట్ ఎలిజబెత్ పాత్రల్ని కలిపేలా నందన జూలియస్‌లు చొరవ తీసుకుంటే కథ ఇంకా వేగంగా... ఆదర్శవంతంగా చైతన్యంగా వుండేది.

- తంగిరాల చక్రవర్తి

కొత్త పుస్తకాలు

ఆలోచింపజేసే 'ఆధిపత్యం'



ఆధిపత్యం (కథల సంపుటి)
రచన :
డా॥ మంతెన సూర్య నారాయణరాజు
వెల : 60/-,
పేజీలు :100,
ప్రతులకు :
విశాలాంధ్ర, సహచర బుక్‌హౌస్‌లు
సెల్ : 9866119355

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో ఈ కథల సంపుటిని ముద్రించారు. దాదాపు ఇరవై కథలు ఈ సంపుటిలో ఉన్నాయి. అన్ని కథలూ ప్రముఖ పత్రికల్లో ప్రచురితమైనవే. 'వల, నాగులు తిరిగే కోనలోన, నిరుద్యోగ పర్వంలో, నైవేద్యం' లాంటి కథలు ఈ సంపుటిలో పాఠకుల్ని... అలరిస్తాయి అనేకంటే ఆలోచింపజేస్తాయి. వీరి కథలపై, రచనలపై ఎం.ఫిల్, పి.హెచ్.డిలు సాగించే స్థితి శ్లాఘనీయం. వృద్ధ దంపతుల ముఖచిత్రం ఆకర్షణీయంగా వేసిన కరుణాకర్ అభినందనీయులు. పుస్తకానికే ఆ చిత్రం నిండుదనం ఇచ్చింది. మాండలిక భాషలో కథ నడపడం, హాస్యంతో కూడిన చక్కని సెటైర్, జాతీయాలను సందర్భోచితంగా వాడడం, వస్తువైవిధ్యం, స్త్రీ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన (ఆధిపత్యం కథ) తీరు ప్రసంసనీయం. కుల సంఘాల తీరు తెల్పే కథా కథనం 'శుభసంకేతం' చాలా బాగుంది. నేటి విద్యా వ్యవస్థపై గ్రామ సీమల్లో భూస్వామ్య వర్గ పెత్తనాన్ని 'రంగనాయకులు' వంటి సాధారణ ఉపాధ్యాయుని (దు)స్థితిని నాగులు తిరిగే కోనలో కథ అద్దం పడుతుంది. స్త్రీ జాతిని, వారి ఔన్నత్యాన్ని కొంచెం కిందకు తగ్గించే సాధారణ ముక్కోణపు ప్రేమకథ దేహోద్ధారకులు (పేజీ95). ఇందులో పాత్రల పేర్లు కూడా చాలా జుగుప్సగా వున్నాయి. 'బొంగు అమృతం', లింకుమూర్తి, సింగరయ్య, లపాటి చింతామణి, లలాస (కథానాయకి) సొంత బావని కాదని మురుగన్‌ని ప్రేమించడం... అతన్ని వదిలి మళ్లీ చివర్లో అమృతం తాళి కట్టడం 1970లలో వచ్చే ప్రేమ కథల్ని గుర్తుకు తెస్తుంది. ఆకాశవాణిలో కథలు, వ్యాస ప్రసంగాలపై స్టేషన్‌లో పనిచేసే వారి మనస్తత్వాలు, కవుల పరిస్థితిపై 'వచ్చిన వాడు ఫల్గుణుడు' కథ బాగుంది. పాఠకుల్ని చదివింపచేసే గుణం వీరి శైలిలో వుంది. సామాజికాంశాన్ని తీసుకుని ప్రజల్ని చైతన్యపరుస్తూ పాలకుల మోసాల్ని, ద్వంద్వ రీతుల్ని ఎండగట్టే మంచి కథలు వీరి లేఖిని నుండి ఈ ప్రపంచీకరణ సంధి యుగంలో విస్తృతంగా వస్తే పాఠకులకు ప్రయోజనకరం.

- టి.సి

సగం మనిషి



ఈ ఫొటోలను చూస్తుంటే 'ఇది నిజమా! లేక మన దృష్టి లోపమా!' అనిపిస్తోందా! మీరు చూస్తున్నది నిజమే. ఇతనికి కాళ్లు లేవు. కాళ్లే కాదు. వీపు కింది భాగమే లేదు. ఇంతకీ ఇతని పేరేంటనుకున్నారు. కెన్నీ ఈస్టర్‌డే. ఇతని వయసు 35 సంవత్సరాలు. ఇవన్నీ సరే. అసలతనికి ఇలా ఎందుకైంది? అనుకుంటున్నారా? ఏం చేస్తామండీ. అన్నీ సరిగ్గా వుంటే సరే! లేకపోతే కష్టమే. కెన్నీకి పుట్టుకతోనే సాక్రల్ ఏజెన్‌సిస్ అనే అరుదైన జబ్బు ఉంది. ఇది వెన్నెముక ఎదుగుదలను అరికడుతుంది. అలాంటి జబ్బున్న కెన్నీని చూసిన వైద్య బృందం మొదట ఆశ్చర్యపోయింది. తర్వాత బాగా ఆలోచించి ఒక నిర్ణయం చేసింది. కెన్నీ వెన్నెముక పూర్తిగా ఎదిగేందుకుగాను అతని కాళ్లను తీసేసింది. 'ఇక చక్రాల బండే గతి' అనుకుంటున్నారా! ఫన్నీ గాదుగానీ కెన్నీకి వీల్‌చెయిరంటే అసలిష్టం లేదు. కృత్రిమ కాళ్లను ధరించడం కూడా ఇష్టం లేదు. వాళ్ల నాన్నతో కలిసి స్కేట్ బోర్డుతో కదలడం, చేతులతో నడవడం నేర్చుకున్నాడు. అయితే అతనికి కాళ్లు లేవు కదా, తిని కూర్చోవడమేనేమో అనుకుంటే పొరపాటే. అందరిలాగే అతనికి ఆటలంటే చాలా ఇష్టం. పైగా ఉద్యోగం కూడా చేస్తున్నాడు. కెన్నీకి ప్రియురాలు కూడా ఉంది. ఆమె పేరు నిక్కీ ఇతని జీవితం మీద ఒక డాక్యుమెంటరీ ('ది మాన్ విత్ హాఫ్ ఎ బాడీ') కూడా తీశారు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
అజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: ఆర్. వంశీకృష్ణ
చదువు: 6వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
లక్ష్యం: క్రికెటర్ కావడం
హాబీలు: సైకిల్ తొక్కడం, క్రికెట్ ఆడడం
చిరునామా: ఆర్. వంశీకృష్ణ
సన్నాఫ్ : ఆర్. గురుప్రసాద్, ఇం.నెం.1-1350,
హెచ్.బి.ఎస్ కాలనీ, ఎమ్మిగనూరు.

పేరు: డి.జ్యోతిసాయి
చదువు: 1వ తరగతి
వయస్సు: 6 సం॥
స్కూలు: చైతన్య లిటిల్ టాలెంట్ స్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: ఆటలు ఆడడం, టీవీ చూడడం
చిరునామా: డి.జ్యోతిసాయి
డాటరాఫ్ : డి.వై.రాజు
గణపవరం, గుంటూరు.

పేరు: గౌస్. సంధాని
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ఎ.పి.ఆర్.స్కూల్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, పేపర్ చదవటం
చిరునామా: గౌస్. సంధాని
సన్నాఫ్ : ముజావర్ కబీరుద్దీన్
కొమ్మూరు, కాకుమాను, గుంటూరు.

పేరు: ఆర్. భవ్య
చదువు: 2వ తరగతి
వయస్సు: 7 సం॥
స్కూలు: లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: స్కిప్పింగ్, క్యారమ్స్, డాన్స్
చిరునామా: ఆర్. భవ్య
డాటరాఫ్: ఆర్. గురుప్రసాద్,
ఇం.నెం. 1-1350, హెచ్.బి.ఎస్ కాలనీ,
ఎమ్మిగనూరు.

పేరు: ఎ. సుభాష్
చదువు: 3వ తరగతి
వయస్సు: 9సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం : ఐ.పి.ఎస్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, పేపర్ చదవడం
చిరునామా: ఎ. సుభాష్
సన్నాఫ్ : ఈరన్న
చీరపల్లి (గ్రా), మునిపల్లి, మెదక్.

పేరు: సిహెచ్.దివ్య
చదువు: 9వ తరగతి
వయస్సు: 14సం॥
స్కూలు: న్యూ లిల్లీమోడల్ హైస్కూల్,
లక్ష్యం : ఐఏఎస్ ఆఫీసర్ కావడం
హాబీలు: చదవటం, టీవీ చూడడం
చిరునామా: సిహెచ్.దివ్య
డాటరాఫ్: సిహెచ్ పద్మారావు
జ్యోతినగర్, ఈస్ట్‌మారేడ్‌పల్లి,
సికింద్రాబాద్.